

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 22, ఆగష్టు 2025 | 16 పేజీలు


## బాల భరోసా సర్వే పకడ్బందీగా చేపట్టాలి

ప్రత్యేక అవసరాలున్న పిల్లలను గుర్తించాలి : కలెక్టర్ పమేలా సత్పతి




2వ పేజీలో...

## ట్రాఫిక్ కంట్రోల్‌పై పోలీసుల ఇష్టారాజ్యం

### ట్రాఫిక్ పెరిగిందా...రోడ్డు మూసేయ్




కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: కరీంనగర్ నగరంలో ట్రాఫిక్ పోలీసుల తీరు వింతగా కనిపిస్తుంది... ట్రాఫిక్ ని కంట్రోల్ చేస్తూ వాహనదారులకు,ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాల్సినా పోలీసులు.... దానిని పక్కన పెట్టినట్లుగా కనిపిస్తుంది. ఎక్కడిక్కడ ట్రాఫిక్ పెరిగితే చాలు రోడ్లు మూసివేయటమే దానికి మార్గం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. మరోవైపు ట్రాఫిక్ నిబంధనలు పాటించటం లేదంటూ భారీగానే జరిమానాలు విధిస్తున్నారు. దీంతో సామాన్య జీవిపై ఓ వైపు పెట్రోల్ భారం మరోవైపు జరిమానాల భారం విపరీతంగా పెరుగుతుంది. దీంతో ట్రాఫిక్ పోలీసుల తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కంట్రోల్ చేయాల్సినా వారే ఎక్కడిక్కడ రోడ్లు మూసివేయటాలు... మరోవైపు నిబంధనలు పాటించటం లేదంటూ అడ్డగోలుగా జరిమానాలు విధించటం ఏమిటన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అంతే కాకుండా స్మార్ట్ సిటీ కింద ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసిన చౌరస్తా వద్ద రోడ్లు మూసివేయటం ఎమిటన్న వాదనలు వినిపిస్తున్నాయి.

2 లో..

స్మార్ట్ ట్రాఫిక్ సిగ్నల్స్ ఉన్న చోటే రోడ్ల మూసివేత | మరి సిగ్నల్స్ ఎందుకు ఏర్పరచినట్లు.. | వాహనదారులకు భారీగా జరిమానాలు

## షూ.. గప్ చుప్... పట్టుకో.. అమ్ముకో

### సీజ్ చేసిన సిలిండర్లు ఎక్కడ..? సిలిండర్ల మాయం వెనుక ఎవరు..?

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: షూ గప్...చుప్ ఎక్కడి దొంగలు అక్కడే..ఆ శాఖలో దొరికితే దొంగలు లేకపోతే లేదు... కరీంనగర్ జిల్లా సివిల్ సప్లయ్ (జిల్లా పౌరసరఫరాల) శాఖ అధికారులు సరికొత్త పంథాలో కొనసాగు తున్నట్లు స్పష్టం అవుతుంది... మమల్ని అడిగేది ఎవరు,ఆపేది ఎవరు అనుకున్నారేమో కానీ ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరు విమర్శలు తావిస్తుంది...




2వ పేజీలో...

## జనహిత పాదయాత్ర విజయవంతం చెయ్యాలి



కేటీఆర్ భాష మార్చుకోవాలి : మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: జనహిత పాదయాత్ర రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోని ఒక నియోజకవర్గంలో మొదట దశలో జరుగుతుందనీ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు... గురువారం కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం,మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఇతర ముఖ్య నేతలతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం నిర్వహించారు..

2 లో..

# జనహిత పాదయాత్ర విజయవంతం చెయ్యాలి

## కేటీఆర్ భాష మార్చుకోవాలి : మంత్రి పొన్నం ప్రభాకర్



కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: జనహిత పాదయాత్ర రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోని ఒక నియోజకవర్గంలో మొదట దశలో జరుగుతుందనీ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు...గురువారం కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం,మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఇతర ముఖ్య నేతలతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈనెల 24 వ తేది చొప్పదండి శాసనసభ నియోజకవర్గంలో గంగాధర మండలంలోని ఉప్పరమల్యాల గ్రామం నుండి కురిక్యాల చౌరస్తా మీదుగా గంగాధర వరకు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ , ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ జనహిత పాదయాత్ర ఉంటుందన్నారు.కరీంనగర్ఉమ్మడి జిల్లా కార్యక్రమంగా తీసుకొని ఈ పాదయాత్ర విజయవంతం చేయాలని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు,అనుబంధ సంఘాలకు ,పార్టీ అభిమానులకు విజ్ఞప్తి చేశారు.జనహిత పాదయాత్ర ద్వారా 19 నెలలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలతో చర్చిస్తూ వారికి అందుతున్న వాటిపై ఆరా తీస్తూ,వారి కష్టాలు తెలుసుకుంటారని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు పార్టీ పక్షాన వారికి అండగా ఉంటూ , ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ముఖ్యమంత్రి సహాయ సహకారాలతో ఈ యాత్ర కొనసాగుతుందన్నారు.చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోఆర్డినేట్ చేస్తున్నారనీ తెలిపారు.24న సాయంత్రం పాదయాత్ర తర్వాత గంగాధరలో బస ఉంటుందన్నారు. 25న ఉదయం ప్రభుత్వ పాఠశాలలో శ్రమ దానం ,మొక్కలు నాటే కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ,మీనాక్షి నటరాజన్ పాల్గొంటారనీ తెలిపారు.మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఆర్టీసీ బస్సుల యజమానులు, సోలార్ యజమానులు, ఇందిరా క్యాంటీన్ యజమానులుగా ఉన్న మహిళలతో మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ ఇంటరాక్షన్ ఉంటుందన్నారు.జిల్లా ముఖ్య కార్యకర్తలతో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ,మీనాక్షి నటరాజన్ ఇష్టాగోష్టితో మాట్లాడతారనీ వివరించారు.

### కేటీఆర్ వాఖ్యలపై మంత్రి పొన్నం కౌంటర్:

కేటీఆర్ భాష థర్డ్ క్లాస్ కి మారిపోయిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.తెలంగాణ బిడ్డగా రాజ్యాంగంలో అపార అనుభవం ఉండి, పేద గ్రామీణ వ్యవసాయం కుటుంబం నుండి వచ్చి హైకోర్టు , సుప్రీం కోర్టు జడ్జి గా చేసిన వ్యక్తి సుదర్శన్ రెడ్డి అని తెలిపారు..ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఇండియా కూటమి సుదర్శన్ రెడ్డి ఎంపిక చేసిందన్నారు.గోడ మీద ఉన్న బిఆర్ఎస్ ఈ ఎన్నికల్లో ప్రజలకు వాస్తవాన్ని చూపెట్టే ప్రయత్నం చేయాలన్నారు. బీజేపీ వెంట వెళ్తారా...? తెలంగాణ బిడ్డ ఉప రాష్ట్రపతిగా ఉండాలని అనుకుంటే ఇండియా కూటమి వెంట వస్తారా వారి విజ్ఞతకే వదిలేస్తున్నమని అన్నారు. ఏ అభ్యర్థికి ఓటేస్తారూ అనే విషయం 9వ తేదిన తెలుస్తుందన్నారు. యూరియా ఎవరు ఇస్తే వారికి ఓటు వేస్తామని కేటీఆర్ చెప్తున్నారు, మరి10 సంవత్సరాలు మంత్రిగా చేసిన ఆయనకు యూరియా ఎవరు ఇస్తారు తెలియదా అని ప్రశ్నించారు.. యూరియా తెలంగాణ ప్రభుత్వం నుండి తయారు కాదన్నారు.యూరియా అంత కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉంటుందన్నారు.తెలంగాణ లో ప్రజా పాలన ప్రభుత్వం ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్, నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు,సన్న బియ్యం పంపిణీ, రేషన్ కార్డులు పంపిణీ, సన్న వడ్లకు 500 బోనస్ ,60 వేల ఉద్యోగాలు, 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా ,60 వేల ఉద్యోగాలు,గురుకుల మెస్ చార్జీలు పెంచాం,అనేక సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి చూసి ఓర్వలేకే బధనం చేసే కుట్ర జరుగుతుందన్నారు.బిఆర్ఎస్ నాయకులు రైతులను భయబ్రాంతులకు గురి చేస్తు,రాక్షసానందం పొందుతున్నారనీ విమర్శించారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు.కొంతమంది కృతిమ కొరత సృష్టించే ప్రయత్నం చేస్తున్నారనీ తెలిపారు.ఎరువులు రాష్ట్ర ప్రభుత్వం కి సంబంధించిన అంశం కాదు,రైతులు గమనించాలన్నారు.బీజేపీ బడ్జెట్ నిధులు కేటాయించని నాడు శాసనసభ లో తీర్మానం చేసి కేంద్రాన్ని డిమాండ్ చేశాం, బిఆర్ఎస్ కలసి రాలేదన్నారు. ఆంధ్రపదేశ్ కి అధిక నిధులు ఇస్తే తెలంగాణ కు అన్యాయం జరిగితే బిఆర్ఎ స్ తాన తందాన అంటుందన్నారు.తెలంగాణ కు అన్యాయం జరిగే ఇక్కడ ఉన్న కేంద్ర మంత్రులు పట్టించుకోవడం లేదు,బీజేపీ మోనంగా ఉంటుం దన్నారు.. కరీంనగర్ లో బీజేపీ ఎంపీ ప్రాతినిధ్యం వహిస్తున్న నియో జకవర్గంలో రైతుల ఎరువుల పై నిరసనలు తెలుపుతున్నారు ఎంపీ బండి సంజయ్ ఎరువుల బాధ్యత మీద చొరవ తీసుకోండని తెలిపారు.తెలంగాణ రైతాంగానికి అవసరమైన ఎరువులు సరఫరా చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వం దే అని తెలిపారు.ఎరువుల కొరత లేకుండా చూసే బాధ్యత మాదన్నారు. ఎన్నికల సంఘం బీజేపీకి అనుబంధంగా పని చేస్తుందని ప్రజలు అనుకుంటున్నారని మంత్రి పొన్నం తెలిపారు...

# ట్రాఫిక్ కంట్రోల్‌పై పోలీసుల ఇష్టరాజ్యం

మొదటిపేజీ తరువాయి

### ట్రాఫిక్ జామ్ అంటూ రోడ్లు మూసివేత:

కరీంనగర్ లో ట్రాఫిక్ కంట్రోల్ చేయాల్సినా పోలీసులు ప్రధాన రోడ్లపై ఎక్కడపడితే అక్కడ రోడ్లు మూసివేయటం ఇప్పుడు చర్చకు దారి తీస్తుంది. ఓవైపు ట్రాఫిక్ కంట్రోలింగ్ కోసం అంటూ అనేక చౌరస్తాలలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలంటూ నగరపాలక సంస్థకు ప్రతిపాదినలు పంపించగా స్మార్ట్ సిటీ కింద కోట్లాది రూపాయాలను వ్యయం చేసి వాటిని ఏర్పాటు చేశారు. తీరా వాటిని ఏర్పాటు చేసిన తర్వాత అక్కడే రోడ్ల మూసి వేయటంతో కోట్లాది రూపాయాల ప్రజాధనం వృదాగా మారింది. రోడ్లు మూసి వేయాలన్న ఆలోచన ఉన్నప్పుడు ఆయా ప్రాంతాల్లో ప్రజాధనంతో ఎందుకు సిగ్నల్స్ ఏర్పాటు చేశారన్న విమర్శలు లేకపోలేదు. ముఖ్యంగా నగరంలో పలు ప్రాంతాల్లో ఉదయం, సాయంత్రాల్లో మాత్రమే భారీగా ట్రాఫిక్ ఉంటుంది.... మిగిలిన సమయాల్లో సాధారణమైన ట్రాఫిక్ ఉంటుంది. దీని కోసం ఏకంగా రోడ్లను మూసివేయటం వల్ల వాహనదారులు చుట్టూ తిరిగిపోవాల్సి వస్తుంది.ఒక్కోసారి రాంగ్ రూట్ లో వెళ్ళి ప్రమాదాలకు కారణం అవుతూ,ట్రాఫిక్ జామ్ కి దారి తీస్తున్నారు..ఒక వద్ద రోడ్డు మూసివేస్తే ఆ ట్రాఫిక్ భారం మరో చౌరస్తాపై పడుతుందన్న విషయాన్ని పోలీసులు మరిచిపోయినట్లుగా ఉంది.చిన్న నగరంలో కిలోమీటర్ల మేరకు రోడ్లపై చుట్టు తిరిగి రావాల్సి వస్తుండడంతో పలువురు వాహనదారులు అడ్డదారిలో రాంగ్ రూట్లల్లో ప్రమాదకరమైన ప్రయాణం చేస్తున్నారు. మరోవైపు ప్రధాన రోడ్లపై ఎక్కడిక్కడ రోడ్లను మూసివేయటం వల్ల వాటికి అనుసంధానంగా ఉన్న చిన్న వీధులపై ట్రాఫిక్ భారం పెరగటంతో కాలనీల్లోని చిన్న విధుల్లోనూ చిన్నారులు సైతం రోడ్లపైకి రాలేని పరిస్థితి నెలకొంది. నగరంలో ప్రధాన రోడ్ల అభివృద్ధి తర్వాత సులువుగా వాహనదారులు ప్రయాణాలు చేస్తున్నారు. అయితే ట్రాపిక్ ఆయా ప్రాంతాల్లో పెరుగుతుందన్న సాకుతో అధికారులు ఏకంగా రోడ్లను పోలీసులు మూసివేస్తున్నారు. గతంలో డాక్టర్ లక్ష్మణ్ (సేవన్ హిల్స్) వద్ద ఆస్పత్రుల వైపు వేళ్లే మార్గాన్ని ట్రాఫిక్ ఇబ్బందుల పేరుతో మూసి వేశారు.దీంతో ఆస్పత్రులకు వేళ్లే రోగులు, అంబులెన్స్ లు కూడ సూర్య నర్సింగ్ హోమ్ వద్ద చుట్టూ తిరిగి వెళ్ళాల్సి వస్తుంది. అక్కడ కూడ రోడ్డు కటింగ్ తక్కువగా ఉండడంతో వాహనాలు తిరగటంలో ఇబ్బందులతో పాటుగా ట్రాపిక్ సమస్యలు తలెత్తున్నాయి..ఈ రోడ్డు మూసివేత విషయంలోనూ గతంలోనే అనేక ఆరోపణలు వ్యక్తం అయ్యాయి. దీని కి రోగుల ప్రాణాలకు సమస్యలు వస్తున్నాయన్న అభిప్రాయాలు కూడ వచ్చాయి. అనంతరం కోర్టు రోడ్డులోనే వావిలాలపల్లి వైపు వెళ్లే పవర్ హౌజ్ వద్ద కూడ ఉదయం, సాయంత్రాలు ట్రాఫిక్ పెరుగుతుందని ఆ రోడ్డును కూడ మూసివేశారు. ఈ ట్రాఫిక్ అంతా కూడ స్పెన్సార్ చౌరస్తా వద్ద పడింది. ఇప్పుడు ఈ స్పెన్సార్ చౌరస్తా వద్ద కూడ ఉదయం, సాయంత్రాలు వాహనాల సంఖ్య పెరగటంతో ట్రాఫిక్ సమస్యలు మొదలైనాయి. ఈ ప్రాంతంలో స్మార్ట్ ట్రాఫిక్ సిగ్నల్స్ కూడ ఉన్నాయి. దీనిని కూడ గత రెండు రోజులుగా పోలీసులు రోడ్డు మూసివేశారు. దీంతో ఇప్పుడు ఈ ట్రాపిక్ భారం అంతా ఎస్ఆర్ఆర్ కళాశాల చౌరస్తా వద్ద పెరిగింది. అలాగే కరెంట్ ఆఫీస్ వద్ద ఉన్న మలుపు నుంచి వావిలాలపల్లి వేళ్లే వైపు అనేక మంది వాహనదారులు రాంగ్ రూట్ ను అనుసరిస్తున్నారు. అలాగే సిరిసిల్ల రోడ్డులోనూ పాత లేబర్ అడ్డా వద్ద స్మార్ట్ సిగ్నల్స్ ఉన్న కూడ ట్రాఫిక్ సమస్య వస్తుందన్న సాకుతో ఈ రోడ్డును నాలుగు నెలల క్రితమే మూసి వేశారు. ఈ ట్రాఫిక్ భారం జయరాం ఆస్పత్రి వద్ద ఉన్న రోడ్డు మలుపుపై పడగా ఈ మలుపు కూడ చిన్నగా ఉండడంతో ఇబ్బందులు రావటంతో పాటుగా ప్రమాదాలకు కూడ కారణంగా మారుతున్నాయి. కంట్రోల్ చేయటం మరిచి ఎక్కడిక్కడ రోడ్లు మూసివేస్తూ సరికొత్త ఆలోచన విధానానికి కరీంనగర్ పోలీసులు తెరలేపారు...

### అసలు సిగ్నల్ వ్యవస్థ కరెక్టేనా:

స్మార్ట్ సిటీ కింద ఓ కాంట్రాక్టర్ కి సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు 80 కోట్ల 50 లక్షలకు ప్రాజెక్ట్ అధికారులు అప్పజెప్పారు..అప్పుడు పూర్తి స్థాయిలో పనులు పూర్తి కాకముందే 90 శాతం నిధులు కాంట్రాక్టర్ కి చెల్లించడం విశేషం. ఇకా కేవలం 7 కోట్ల 33 లక్షల బిల్లు మాత్రమే స్మార్ట్ సిటీ కాంట్రాక్టర్ కు చెల్లించాలని అధికార గణాంకాలు చెబుతున్నాయి...

### తప్పు ఎవరిది:

మరి సిగ్నల్ వ్యవస్థ కరెక్ట్ గా ఏర్పాటు చేయలేదని పోలీసులు ఒకవైపు కాంట్రాక్టర్ పై తోసేస్తూ ఉంటే...మరోవైపు కాంట్రాక్టర్ ఏమో నేను సిగ్నల్ అన్ని చోట్ల ఒకేసారి ఆన్ చేస్తే ట్రాఫిక్ జామ్ అవుతుందనీ పోలీసులు వాళ్ళు సిగ్నల్స్ ఆఫ్ చేయాలని కోరుతున్నట్లు చెప్తున్నారు..మరి ఎవరిది ఇక్కడ తప్పు...కాంట్రాక్టర్ దా లేక పోలీసులదా..... మరి ముడుపులు తీసుకొని కాంట్రాక్టర్ కు బిల్లులు చెల్లించి సిగ్నల్ వ్యవస్థతో పాటు ప్రజాధనం గాలికి వదిలేసిన జిల్లా అధికారులదా..... లోగుట్టు పెరుమాళ్ళకే తెలియాలి..



బాల భరోసా

# సర్వే పకడ్బందీగా చేపట్టాలి

## ప్రత్యేక అవసరాలున్న పిల్లలను గుర్తించాలి : కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** బాల భరోసా కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఐదు సంవత్సరాలలోపు పిల్లల సర్వేను పకడ్బందీగా చేపట్టాలని, తద్వారా ప్రత్యేక అవసరాలున్న వారిని గుర్తించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల భరోసా కార్యక్రమంపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం సమావేశం జరిగింది.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదు సంవత్సరాల లోపు గల సుమారు 42 వేల మంది పిల్లల సర్వేను అంగన్వాడీ టీచర్లు, ఆర్.బి.ఎస్.కే సిబ్బంది చేపట్టారని తెలిపారు. 42 అంశాలతో కూడిన ప్రశ్నావళిని పూర్తి చేశారని, అయితే ఈ సర్వేను మరొకసారి సరి చూడాలని తెలిపారు. సర్వే సరిగ్గా చేయకపోతే ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను గుర్తించలేక పోతామని, తద్వారా వారికి ప్రభుత్వం అందించే వివిధ సేవలకు దూరమవు తారని అన్నారు. ప్రభుత్వం నుంచి బాల భరోసా కార్యక్రమానికి సంబంధించి పూర్తి మార్గదర్శకాలు వచ్చాక ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల కోసం చేపట్టాల్సి న కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని తెలిపారు. ఆర్ బి ఎస్ కే సిబ్బంది టీం వారీగా సర్వేను పునః పరిశీలించాలన్నారు. భవితా కేంద్రాల్లోని ఐఆర్పీలు సైతం ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల వివరాలు సేకరించాలని అన్నారు. అతిగా బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని ఎన్ ఆర్ సి సెంటర్ కి రిఫర్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి సాజిత, పిఓ సనా, సిడిపివోలు సబిత, శ్రీమతి, నర్సింగారాణి, సుగుణ, ఐసిడిఎస్, ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

# షూ.. గప్ చుప్... పట్టుకో..

## అమ్ముకో సీజ్ చేసిన సిలిండర్లు ఎక్కడ..?

## సిలిండర్ల మాయం వెనుక ఎవరు..?

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: షూ గప్...చుప్ ఎక్కడి దొంగలు అక్కడే..ఆ శాఖలో దొరికితే దొంగలు లేకపోతే లేదు... కరీంనగర్ జిల్లా సివిల్ సప్లయ్ (జిల్లా పౌరసరఫరాల) శాఖ అధికారులు సరికొత్త పంథాలో కొనసాగుతున్నట్లు స్పష్టం అవుతుంది... మమల్ని అడిగేది ఎవరు,ఆపేది ఎవరు అనుకున్నారేమో కానీ ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరు విమర్శలు తావిస్తుంది...

### సిలిండర్లు ఏమైనట్టు:

2024లో సివిల్ సప్లయ్ అధికారులు తనిఖీలు చేపట్టి 157 సిలిండర్లు, 2025 సంవత్స రంలో 109 సిలిండర్లు సీజ్ చేసినట్లు అధికారంగా ప్రకటించారు. మరి ఎందులో ఎన్ని సిలిండర్లు ఉన్నాయి..మిగతావి ఏమయ్యాయి అంటే సమాధానం దాటవేశారు... అధికారులు ఓ గోదాం పేరు చెప్పి సిలిండర్లు ఉన్నాయి అని చెప్తే, అక్కడి ప్రభాతవార్త వెళ్తే సిలిండర్లు చూపించకుండా సదరు గోదాం యజమాని తాళం వేసుకోవడం గమనార్హం...

### ఎవరు మాయం చేశారు:

అధికారంగా సీజ్ చేసినట్లు ప్రకటించిన సిలిండర్లలో సుమారు 50 పైచిలకు పైగా సిలిండర్లు సివిల్ సప్లయ్ అధికారులు మాయం చేస్తే...ఇకా అధికారికంగా హంగూ ఆర్భాటంతో తనిఖీలకు వెళ్ళి లెక్కలోకి రాకుండా జేబులోకి వచ్చేలా ఎన్ని సిలిండర్లు అమ్ముకొని మాయం చేశారో అనే ఆరోపణలు లేకపోలేదు...

### పట్టుకో అమ్ముకో:

కంచె చేను మేసింది అంటే ఇదేనేమో.. అధికారంగా తనిఖీలు చేస్తూ అనధికారికంగా జేబులు నింపుకుంటూ మూడు పువ్వులు ఆరు కాయలుగా పౌరసరఫరాల శాఖ అధికారులు విరాజిల్లు తున్నారు...మరి ఉన్నతాధికారులు చోద్యం చూస్తున్నట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి... పౌరసరఫరాల శాఖ నుంచి వారికి కూడా ముడుపులు వెళుతున్నట్లు సమాచారం... ఈ విషయంపై వివరణ కోరేందుకు జిల్లా పౌరసరఫర శాఖ కార్యాలయానికి వెళ్తే అధికారులు అందుబాటులో ఉండటంలేదు.. ఫోన్ లో సంప్రదిస్తే వివరాలు వెల్లడించకపోవడం వారికే చెల్లింది...

# ప్రభుత్వ పీజీ, డిగ్రీ కళాశాల గర్ల్స్ హాస్టల్ విద్యార్థులకు వైద్య శిబిరం




**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల ప్రభుత్వ పీజీ, డిగ్రీ కళాశాల గర్ల్స్ హాస్టల్ లో విద్యార్థులకు డాక్టర్ చందన ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 35 మంది విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అదే విధంగా వర్తక సంఘం ఏరియాలో డాక్టర్ మహోన్నత పటేల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి 58 మంది కాలనీ వాసులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. ముగ్గురు జ్వర పీడితులకి రక్త నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు. అదే విధంగా వెంకటేశ్వరపల్లి గ్రామంలో డాక్టర్ బిందు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి 30 మంది గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం మేరకు మందులు పంపిణీ చేయడం జరిగింది. ముగ్గురు జ్వర పీడితులను గుర్తించి రక్త నమూనాలను సేకరించి వ్యాధి నిర్ధారణకు ల్యాబ్ కు పంపించడం జరిగింది. ఈ వైద్య శిబిరాలకు వచ్చిన ప్రజలకు అసంక్రమిత వ్యాధులు రక్త పోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులకి సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్య మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత డ్రైడే ల పై అవగాహన కల్పించారు. మహిళలకు ఆరోగ్య మహిళా ప్రోగ్రాం పై అవగాహన కల్పించారు. దోమల నివారణ, అవి కుట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను గ్రామస్తులకి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చందన, డాక్టర్ మహోన్నత పటేల్, డాక్టర్ బిందు, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్స్ రత్నకుమారి, సదానందం, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎంలు మంజుల, రజిత, రాధ, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సన్న, చిన్న కారు రైతులకు సబ్సిడీ పై వ్యవసాయ పరికరాలు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

వ్యవసాయ యాంత్రీకరణ స్మామ్ 2025 పథకంలో భాగంగా జమ్మికుంట మండలంలోని సన్న, చిన్న కారు రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందజేయనున్నట్లు, రైతులు సెప్టెంబర్ 5 లోపు దరఖాస్తు చేసుకోవాలని జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ ప్రకటనలో తెలిపారు. జమ్మికుంట మండలానికి 160 బ్యాటరీ లేక మాన్యువల్ ఆపరేటెడ్ స్ప్రేయర్లు, 36 పవర్ స్ప్రేయర్లు, 12 రోటవేటర్లు, 2 సీడ్ కం ఫెర్టిలైజర్ డ్రిల్లర్లు, 12 (డిస్క్ హేరో, కల్టివేటర్, కేజ్ వీల్స్, ఎంబి ప్లవ్, రోటో పడ్లర్ లలో ఏదైనా ఒకటి), 1 బండ్ ఫార్మర్ (నాన్ పిటిఒ), 1 పవర్ విడర్, 3 బ్రష్ కట్టర్లు, 1 పవర్ టిల్లర్, 1 స్ట్రా బెలర్లు పరికరాలు జిల్లా నుండి కేటాయించడం జరిగిందని తెలిపారు. చిన్న, సన్న కారు రైతులకి, మహిళా రైతులకి, ఎస్సీ, ఎస్టీ రైతులకు 50 శాతం సబ్సిడీ చొప్పున, ఇతర రైతులకి 40 శాతం సబ్సిడీ చొప్పున ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుకు అప్లికేషన్ ఫారం, ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ బుక్, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, ట్రాక్టర్ ఆర్సి, చిన్న, సన్న కారు రైతు పత్రం అవసరమని, ఆసక్తి గల రైతులు పైన పేర్కొన్న జిరాక్స్ లు దరఖాస్తు ఫారంతో జత చేసి, రైతు వేదికల్లో వ్యవసాయ విస్తరణ అధికారికి లేదా మండల వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం, ఆబాది జమ్మికుంట వద్ద అప్లై చేసుకోగలరని తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## ఆర్టీసీ బస్సులో నుండి జారిపడ్డ విద్యార్థులు.. ద్దరు మోడల్ స్కూల్ విద్యార్థులకు గాయాలు

**.మానకొండూర్: ప్రభాతవార్త:**

ఆర్టీసీ బస్సులో నుండి జారి కింద





పడడంతో ఇద్దరి విద్యార్థులకు తీవ్ర గాయాలు అయిన సంఘటన గురువారం పోచంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మానకొండూర్ మండలం పోచంపల్లి మోడల్ స్కూల్ లో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు గురువారం సాయంత్రం స్కూల్ సమయం ముగిసాక ఆర్టీసీ బస్సు ఎక్కే ప్రయత్నలో బస్సులో నుండి జారి కింద పడిపోయారు.గాయపడిన వారిలో మానకొండూర్ మండలం చెంజర్ల గ్రామానికి చెందిన అశోక్ అనే 8వ తరగతి విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు.యశ్వంత్ ఆరవ తరగతి అనే ఇద్దరి విద్యార్థులకు గాయాలయ్యాయి. బస్సు కింద జారిపడటంతో బస్సు రేకు తగిలి విద్యార్థులకు తొడకు,కాలుకు,నుదుటిపై గాయలైనట్లు తెలిపారు.గాయపడిన విద్యార్థులను 108 అంబులెన్సులో చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ఆర్టీసీ డ్రైవర్ నిరక్ష్య కారణంగా ప్రమాదం జరిగి ఉంటుందన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో చిన్నారులకు స్వర్ణామృత ప్రాసన

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి వారి దివ్య మంగళ శాసనములతో ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున దాతల సహకారంతో ఈనెల 21న గురువారం రోజున భావ ఆయుర్వేద స్వర్ణామృత ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆరు నెలల పిల్లల నుండి 16 సంవత్సరాల పిల్లల వరకు సుమారు 136 మందికి మందు గుళికలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి డింగరి హరికృష్ణమాచార్యులు, వికాస తరంగిణి జమ్మికుంట శాఖ సభ్యులు చీఫ్ కో ఆర్డినేటర్ అంతం రాజిరెడ్డి, పుల్లూరి ప్రభాకర్ రావు, రామడుగు రవీందర్ రావు, శంకర్ రెడ్డి, ఎదులాపురం వెంకటేష్, సమ్మయ్య, పొనగంటి సురేష్, కర్ర రజిత, దేవి తదితరులు పాల్గొన్నారు.

## స్వాములకు 21 రోజు బిక్ష కార్యక్రమం నిర్వహించిన మమత రవి కుమార్ దంపతులు



**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలోని పంచముఖ హనుమాన్ దేవాలయంలో అతి ముఖ్యమైన శ్రావణమాసంలో హనుమాన్ మాలధారణ స్వాములకు 21 రోజు అన్నప్రసాద కార్యక్రమాన్ని హిందూ ధర్మ పరిరక్షణకై కృషి చేస్తూ అనేక విధాల సేవలు చేస్తున్న పొనగంటి మమతా రవి కుమార్ లు బిక్ష కార్యక్రమం నిర్వహించారు. హనుమాన్ మాలధారణ స్వాములు వారిని సత్కరించారు. మీరు సమాజానికి ఇంకా ఎంతో సేవ చేయాలని, అదే విధంగా ఆ భగవంతుడి ఆశీస్సులు మీ కుటుంబాలపై ఉంటాయని స్వాములు ఆశీర్వదించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల ముందుచూపు



**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామం నుండి కమలాపూర్ వరకు ఉన్న ప్రధాన రహదారి కి ఇరువైపులా చెట్లు, ముళ్ళ పొదలు, ఎక్కువగా ఉండడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ పరిస్థితి రోడ్డు ప్రమాదాలకు కూడా దారితీయవచ్చు. ఈ విషయాన్ని గమనించిన కమలాపూర్ పోలీసులు, ఎస్ఐ వీరభద్రరావు నేతృత్వంలో తమ సిబ్బందితో కలిసి జెసిబి సహాయంతో రోడ్డుకి ఇరువైపులా ఉన్న చెట్లు, ముళ్ళపొదలను తొలగించారు. ఈ కార్యక్రమం వల్ల రోడ్డు భద్రత మెరుగుపడి, ప్రమాదాలు జరగకుండా ఉండడానికి ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నామని ఎస్ఐ వీరభద్రరావు తెలిపారు. అదే విధంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలలో ప్రమాదాలు నివారించే కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. రోడ్డు భద్రతను మెరుగుపరచడానికి, ప్రమాదాలను నివారించడానికి పోలీసు శాఖ చేస్తున్న ఈ ప్రయత్నాన్ని ప్రజలు అభినందిస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని ప్రజలు ఆశిస్తున్నారు.

## వినాయక చవితికి ముందస్తు అనుమతి తప్పనిసరి

**వీణవంక, ప్రభాత వార్త:**

వినాయక చవితి పండుగకు ముందస్తు అనుమతి తీసుకోవాలని వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి సూచించారు. నవరాత్రి వేడుకల నిర్వాహకులు కమిటి ఏర్పాటు చేసి, మార్గదర్శకాలు, జాగ్రత్తలు పాటించాలని, రాత్రి 10 తర్వాత కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. వినాయకుడి నిమజ్జనోత్స వాల్లో మండపాల వద్ద, ఊరేగింపు సమయంలో డీజేలకు అనుమతి లేదని, నిమజ్జనలను శాంతియుతంగా జరుపుకోవాలని, ట్రాఫిక్కు అంతరాయం కలిగించొద్దని, చెరువులు, వాగుల వద్దకు చిన్నపిల్లలను తీసుకుపోరాదని, నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా నిర్వాహకులు, పోలీసులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసు వారు తీసుకొచ్చిన అప్లికేషన్ కేవలం భద్రత పరమైన అంశానికి మాత్రమే సంబంధించిందని, వాటి నిర్వహణ కొరకై పోలీస్ వారు రూపొందించిన అప్లికేషన్ లో వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.

## మృతుడు కుటుంబ సభ్యులనుపరామర్శించిన మనోహర్

**రుద్రంగి ప్రభాత వార్త:**



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన సిర్రం వెంకటి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి వారికి మనోధైర్యాన్ని ఇచ్చారు. వారి వెంవెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాడిశెట్టి ఆనందం,మండల అధ్యక్షులు దేగావత్ తిరుపతి,గ్రామ శాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్, గంగం మహేష్, ఉప్పులూటి గణేష్, కోడిగంటి శ్యాం, మరి గడ్డ నరేష్,సింగరపు గంగరాజం, పాల్గొన్నారు.

## బీజేపీ బలోపేతానికి కృషి

**చందుర్తి ఆగస్టు 21 ప్రభాతవార్త**



బీ జ ే ఎ ీ బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తానన్ని జిల్లా బీజేపీ ప్రధాన కార్య దర్శి సిరికొండ శ్రీని వాస్ అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకమైన సిరికొండ శ్రీనివాస్ ను బిజెపి నాయకులు గురువారం సన్మానించారు, శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శి పదవి ఇవ్వడం పట్ల కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్, వేములవాడ బిజెపి ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు, జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ,సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఫోన్ చెట్టి రాకేష్, మండల ప్రధాన కార్యదర్శి పెరుక గంగరాజు, బిజెపి నాయకులు జీవన్, మహేందర్ రెడ్డి, జలంధర్, శ్రీహరి, తిరుపతి,చింతకుంట శ్రీనివాస్, పెరుక రంజిత్,రమేష్, సురేష్, నవీన్, మధు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ బ్యాంక్ ఖాతాలు, బిజినెస్ అండ్ ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్, పేరు తో సైబర్ మోసం


**సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి**

**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల కి చెందిన బాదితుడు బిజినెస్ అండ్ ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్ పేరు తో సైబర్ మోసానికి గురై ఖాతా నుంచి రూ. 53 లక్షల పోగొట్టుకున్నారు. పై బాదితుడు తాము మోసపోయారని విషయం తెలుసు కొని సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్ర యించారు. ఈ విషయాన్ని తీవ్రంగా పరి గణించిన పోలీసులు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శికాగోయల్ ఐపీఎస్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ డి.ఎస్.పి వెంకటరమణ నేతృత్వంలోని స్పెషల్ టీమ్ కోరుట్ల సీ.ఐ సురేష్, బుగ్గారం ఎస్సై సతీష్, సైబర్ క్రైమ్ శీ। లు కృష్ణ, దినేష్ కుమార్, సిబ్బంది స్పెషల్ ఆపరేషన్ లో పోలీస్ బృందాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి లోతైన విచారణ మొదలు పెట్టిన క్రమంలో స్టాక్ మార్కెట్ బిజినెస్ అండ్ ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్ పేరు సైబర్ మోసానికి పాల్పడిన నిందితులకు చెందిన బ్యాంక్ ఖాతాలను గుర్తించారు. నిందితులు కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూర్ లో



ఉన్నట్లు గుర్తించి అక్కడికి వెళ్లి పక్క ప్రణాళికతో అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఒక్కొక్కరి ఖాతాను పరిశీలించి స్టాక్ మార్కెట్ బిజినెస్ అండ్ ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్ పేరుతో జరుగుతున్న మోసలను తెలుసుకున్నారు. ఈ యొక్క ముగ్గురు నిందితులు కలకత్తా లో ఓ ముఠా ద్వారా ట్రాన్సాక్షన్ చేస్తున్నట్లు గుర్తించడం జరిగింది. నిందితులు బెంగళూరుకు చెందిన నిందితుడు నాగేంద్ర ప్రసాద్ సులువమైన మార్గాలను ద్వారా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో తన సహచరుడు అన్వర్ సూచనలతో కలకత్తాలో గ్యాంగ్ సభ్యులతో కలసి బిజినెస్ అండ్ ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్ పేరుతో ప్రజలను మోసగించడం ద్వారా వచ్చిన డబులను ఇతర ఖాతాలకు బదిలీ చేసినట్లు విచారణలో తేలడం జరిగింది. ఇతని పై దేశవ్యాప్తంగా ఎన్సీఆర్పి పోర్టల్ నందు 71 కేసులు నమోదుకావడం జరిగింది. నిందితుని వద్ద నుండి మొబైల్ ఫోన్, బ్యాంక్ అకౌంట్ బుక్స్, చెక్ బుక్స్ స్వాదినం చేసుకోవడం జరిగింది. యోగేష్ కదం డి. దశరథ రావు, సునీల్ పైన తెలిపిన ఇద్దరు నిందితులు జల్సాలు చేయడానికి డబ్బులు సులభంగా సంపాదించాలని ఉద్దేశంతో మరో కొంతమంది వ్యక్తులతో కలిసి ఇతరుల పేర్ల పైన, వీరి పేర్ల పైన బ్యాంక్ ఖాతాలను ఓపెన్ చేసి అట్టి బ్యాంక్ ఖాతాలను సైబర్ నెరగాళ్లకు అమ్ముతూ తద్వారా వచ్చిన డబ్బులను జల్సాలకు ఉపయోగించు కునేవారు. వీరి పైన దేశవ్యాప్తంగా ఎన్ సి ఆర్ పి పోర్టల్ నందు 22 కేసులు నమోదుకావడం జరిగింది. నిందితుల వద్ద నుండి మొబైల్ ఫోన్, బ్యాంక్ అకౌంట్ బుక్స్, చెక్ బుక్స్ స్వాదినం చేసుకోవడం జరిగింది. గురువారం నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది.

# కోరుట్ల వార్త



## ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన రాజశ్రీ

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రాజశ్రీ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందాడు. ఏఎస్ఐ రాజశ్రీ కీ జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ స్టార్ చిహ్నాన్ని అలంకరించి శుభా కాంక్షలు తెలిపారు. పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు.

## ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

**గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి**

**అన్ని మతాల పెద్దలతో పీస్ కమిటీ సమావేశం**




**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.** ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి సూచించారు. గురువారం గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో అన్ని మతాల పెద్దలతో పీస్ కమిటీ సమావేశం నిర్వేహించారు. ఈ సందర్భంగా హిందూ, ముస్లిం మత పెద్దలు, వివిధ మండప నిర్వాహకులు అభ్యర్థనలను, సందేహాలు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముందుగా వినాయక విగ్రహాల ప్రతిష్టాపనకు ప్రతి ఒక్కరు ఆన్లైన్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. మండపల వద్ద నాణ్యమైన ఎలక్ట్రికల్ వైర్స్ను వాడాలని సూచించారు. అగ్ని ప్రమాద నిరోధక చర్యలు పక్కాగా అమలు చేయాలని, మండపల వద్ద సరైన పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది కలిగే విధంగా రోడ్లపై వినాయక మండపల ఏర్పాటు చేయకూడదని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో మండపల నుండి బయటికి వెళ్లే మార్గాలను స్పష్టంగా ఏర్పాటు చేయాలన్నారు. అధిక శబ్దం కలిగించే సౌండ్ సిస్టమ్స్, డిజేల వినియోగం పూర్తిగా నిషేధించాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, వాలంటీర్లను నియమించి, వారిని పోలీసులతో సమన్వయం కలిగి ఉండేలా చూడాలన్నారు. వినాయక విగ్రహాల నిమజ్జనం క్రమబద్ధంగా జరిగేలా ప్రత్యేక మార్గదర్శకాలు పాటించాలి. భక్తుల దర్శనానికి ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలీసులూ, నిర్వాహకులూ పరస్పర సహకారంతో కలిసి పని చేయాలని సూచించారు. ఉత్సవాల సమయంలో ఎటువంటి మత సంబంధ విభేదాలు రాకుండా సోదరా భావంతో అన్ని పండగలు జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ పోలీసు శాఖ వారికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమం ఎస్ఐ రమేష్, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల ధర్నా



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :** కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో యూరియా కోసం రైతులు రోడ్డుపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు గ్రామంలో యూరియా కొరత ఉందని, దేశానికి వెన్నుముక రైతులేనని భావిస్తూ రైతులు యూరియా కోసం కష్టాలు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం రైతులను పట్టించుకోవడంలేదన్నారు. ప్రభుత్వం త్వరగా రైతులకు పరిష్కారం చూపాలని యూరియా కొరత లేకుండా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మాజీ సర్పంచ్ వన తడువుల అంజయ్య, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రీడల వల్ల మానసిక ఉల్లాసం

**కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త:**

క్రీడల వల్ల మనిషికి మానసికల్లాసాన్ని కలిగిస్తుందని మండల తాసిల్దార్ జగదీశ్వరరావు అన్నారు గురువారం మండల స్థాయి ఎస్ జి ఎఫ్ 2025 26 స్కూల్ గేమ్స్ స్థానిక ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ప్రారంభించారు... ఈ పోటీలలో పాల్గొనేందుకు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగానికి పెద్దపీట వేస్తుందని చెప్పారు . క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక దృఢ



త్వాన్ని కూడా అలవరుస్తాయని తెలిపారు.. విద్యార్థులకు క్రీడల వల్ల జట్టు కృషి, నాయకత్వం, ఓర్పు మరియు ఆత్మవిశ్వాసం వంటి జీవిత నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయని అంతేగాకుండా క్రీడలు సామాజిక, వ్యక్తిత్వ వికాసానికి కూడా దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం మండల విద్యాధికారి మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి క్రీడాకారుల్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజులో భాగంగా బాలికల విభాగంలో అండర్ 14 అండర్ 17 కబడ్డీ, ఖో ఖో పోటీలను నిర్వహించబడినవని మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు జోనల్ స్థాయిలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీత ఎస్ జి ఎఫ్ మండల కార్యదర్శి బండి కుమారస్వామి వ్యాయామ ఉపాధ్యాయులు ప్రశాంత్ ,మణిమాల, దుర్గాప్రసాద్, నజీమ్ ,నరేష్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు పెద్దపల్లిలో ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్లో రక్తదాన శిబిరాన్ని బిజెవైఎం నాయకులు రేండ్ల వేణు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 30 మంది రక్తదానం చేశారు. అదేవిధంగా జెండా చౌరస్తాలో బిజెపి నాయకులు లింగంపల్లి కరుణాకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సురేష్ రెడ్డి నిరంతరం ప్రజా సేవలో ఉంటారని, ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు సమర్పించి, నిండు నూరేళ్ల చల్లగా ఉండేలా దీవించాలని వేడుకుంటూ రానున్న రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాల్త ప్రశాంత్, గజ్జెల శ్రీనివాస్, భాను ప్రకాష్, వేణుగోపాల్, కోతుల సంజీవ్, సోన్నాయితేకం రాజ్, అఖిల్, బన్నీ, వంశీ, తిరుపతి, చింటూ, ప్రశాంత్, వేణు, అక్షయ్ తదితరులున్నారు.

## విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో చదవాలి.

**ఎస్సై దీకొండ రమేష్**

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన సదస్సును ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పోత్కపల్లి పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించారుఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ చదువు చెప్పిన గురువులకు కన్న తల్లి దండ్రులకు మనం పుట్టి పెరిగిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేద నకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని అన్నారు విద్యార్థులు మంచి ప్రవర్తన కలిగి ఉండాలి. ఉపాధ్యాయులతో తోటి విద్యార్థులతో క్రమశిక్షణతో మంచిగా ఉండాలి భవిష్యత్తు ప్రణాళికతో మంచిగా చదువుకోవాలని విద్యార్థులకు ఉపాధ్యాయులు భవిష్యత్తు బాటలాగా ఉంటారు కాబట్టి వారు మందలించిన అది విద్యార్థులకు మంచి విద్యను బోధించడానికి అని గుర్తించాలి ప్రతి విద్యార్థి భవిష్యత్తులో సమాజంలో మంచి పౌరుడిగా ఉండడానికి కృషి చేయాలి. విద్యార్థులు మంచి చదువుతో పాటు సమానంగా క్రీడల్లో పాల్గొనాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు మైనరు డ్రైవింగ్ చేయరాదు హెల్మెట్ ధరించే డ్రైవింగ్ చేయాలి మత్తు పదార్థాలకు గుట్కాల మద్యపానియాల అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు అమ్మాయిలు మహిళల పట్ల గౌరవం కలిగి ఉండాలని అసభ్యంగా ప్రవర్తించిన ,ఈవ్ టీజింగ్ రాగింగ్ వంటి వాటి జోలికి వెళ్ళకూడదని తల్లిదండ్రులను గురువులను ఉపాధ్యాయులను గౌరవించాలి ఉన్నత లక్ష్యాన్ని పెట్టుకొని మంచిగా చదువుతూ ముందుకు సాగాలి అని విద్యార్థులకు అవగాహన కల్పించారు

# చేయూత పెన్షన్ దారుల మహా గర్జనను విజయవంతం చేయండి

## కొమ్ము శేఖర్ మాదిగ

## జగిత్యాల జిల్లా ఇంచార్జీ

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

వికలాంగుల పెన్షన్ 4000 రూపాయల నుండి 6000 రూపాయల వరకు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు చేనేత కార్మికులు ఇతర ఆసరా చేయూత పెన్షన్ దారుల పెన్షన్ 2000 రూపాయల నుండి 4000 రూపాయల వరకు పెన్షన్లను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సెప్టెంబర్ 9న హైదరాబాదులోని పరేడ్ గ్రౌండులో జరగబోయే వికలాంగులు మరియు ఆసరా చేయూత పెన్షన్ దారుల మహాగర్జనను విజయవంతం చేయాలని ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగిత్యాల జిల్లా ఇంచార్జీ కొమ్ము శేఖర్ మాదిగ కోరారు. ఈ మేరకు జగిత్యాల పట్టణ కేంద్రంలోని మాదిగ సంఘం భవనంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు



సురుగు శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన నిర్వహించరు. ఈ సందర్భంగా కొమ్ము శేఖర్ మాట్లాడుతూ..వికలాంగులకు 4000 నుండి 6000 వరకు,వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు చేనేత కార్మికులు మరియు ఇతర ఆసరా చేయూత పెన్షన్లను 2000 నుండి 4000 వరకు పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి నమ్మించి అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలల తర్వాత కూడా ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు పెంచకుండా వారి బకాయిలను చెల్లించకుండా పెన్షన్ దారులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ సెప్టెంబర్ హైదరాబాదులో జరగబోయే మహాగర్జనకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పెన్షన్ దారులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమాల గంగారంమాదిగ, యంఎస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చేట్పల్లి లక్ష్మణ్,జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్,జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్,మహిళ విభాగం రాష్ట్ర నాయకురాలు శనిగరపు కాంతక్క, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లి అనిల్,జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు,జిల్లా నాయకులు నక్క సతీష్,మీసాల సాయిలు,దయ్యాల అనుమంతు ,జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి బొల్లరపు దివాకర్,ధర్మపురి నియోజికవర్గ ఇంచార్జి చిర్ర లక్ష్మణ్, గొల్లపల్లి మండల అధ్యక్షులు చెవులమద్ది రమేష్,వెల్గటూర్ మండల అధ్యక్షులు చెన్న కుమార స్వామి, బీర్పూర్ మండలం అధ్యక్షులు,సుద్దాల తిరుపతి,ధర్మపురి మండల చెందోలి శ్రీనివాస్,బుగ్గరం మండల అధ్యకులు,నక్క రాజేందర్,ఎంఎస్పి మండల అధ్యక్షుడు , దూడ సామ్యులు,కళాకారులు సిద్ది సురేష్,గొల్లపల్లి మండల ప్రధాన కార్యదర్శి,మనల నరేష్, లింగంపల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ సీఎం రేఖగుప్త పై దాడిని ఖండించిన భారత్ సురక్ష సమితి నాయకులు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :**

జిల్లా కేంద్రంలోని భారత్ సురక్ష సమితి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసిఎస్ రాజు, అక్కినపల్లి కాశీనాథన్ చిట్ల గంగాధర్ మాట్లాడుతూ ఢిల్లీ లో ప్రజా దర్బార్ కార్యక్రమంలో సీఎం రేఖ గుప్తా పై అగాంతకుడు దాడిని చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కుక్కలను షెల్టర్ హోమ్ కు తరలించాలని కోర్టు తీర్పు ఇచ్చిన దానికి నిరసనగా ఢిల్లీ సీఎం పై భౌతిక దాడికి పాల్పడ్డాడనీ , మతిస్థిమితం లేని కారణంగా ఈ దాడికి పాల్పడ్డాడంటూ నిందితుడిని వెనుకేసుకొనే ప్రయత్నం చేస్తున్నారని కుహనా సెక్యులర్ వాదులు కొంతమంది ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి ఇలా చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే దాడి చేసిన వారిపై కఠినంగా శిక్షి ంచాలని ఇలాంటి పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలాంటి వారిపై కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం, చిట్ల గంగాధర్, సింగం గంగాధర్, ఎడమల వెంకట్ రెడ్డి, వేముల దేవరజమ్, కొత్తకొండ బలాన్నా, గదసు భూమన్నా వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపు కోవాలి

## జగిత్యాల పట్టణ సిఐ కరుణాకర్

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :**



గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపు కోవాలని జగిత్యాల పట్టణ సిఐ కరుణాకర్ కోరారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, డిఎస్పీ రఘుచందర్ సూచనల మేరకు శుక్రవారం ఉదయం 11 గంటలకు జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్ లో నిర్వహించే సమావేశంలో గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా హాజరుకావాలని సిఐ ఒక ప్రకటనలో కోరారు.

# కనికరం లేని కారుణ్య ఉద్యోగి

## బీవీ తల్లిని ఇంటిలో నుంచి గెంటివేత

## ఆశ్రయమిచ్చిన సీనియర్ సిటీజేన్స్

## జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

జగిత్యాలకు చెందిన నీరవేణి అనసూయ అనే వృద్ధురాలిని కారుణ్య నియామక పథకం కింద ఉద్యోగం పొంది మంచిర్యాల జిల్లా లో పని చేస్తున్న కొడుకు బుధవారం తమ స్వంత ఇంటిలో నుంచి గెంటివేయడంతో జిల్లా సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను ఆశ్రయించింది. తమ కోడలు ప్రోద్భలంతో తనను ఇంటి లో నుంచి గెంటివేశారని రోదిస్తు ఆ తల్లి చెప్పింది...వెంటనే ఆ వృద్ధ తల్లికి తన ఇంట్లో ఆ రాత్రి ఆశ్రయమిచ్చిభోజన వసతి సౌకర్యాలు హరి ఆశోక్ కుమార్ కల్పించారు.గురువారం ఉదయమే ఆ కొడుకుల వద్దకు తమ సంఘ ప్రతినిధులతో వెళ్లిన జిల్లా సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆ కొడుకు,కోడలుకు కారుణ్య నియామక ,వృద్ధుల సంరక్షణ చట్టాలపై కౌన్సెలింగ్ ఇచ్చారు.నిరాదరిస్తే జిల్లా కలెక్టర్ సస్పెండ్ ,లేదా ఉద్యోగం నుంచి తొలగించే అవకాశం ఉందన్నారు. .ఈ కౌన్సెలింగ్ తో వారు స్పందించి తిరిగి తమ తల్లికి క్షమాపణలు చెప్పి తమ ఇంటిలోకి ఆహ్వానించారు. మళ్లీ వారి పోషణ,బాగోగులు చూసుకుంటామని సమ్మతి పత్రం రాసిచ్చారు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రతినిధులు క గౌరిశెట్టి విశ్వనాథం,వెల్ముల ప్రకాష్, పి.సి.హన్మంత రెడ్డి,విజయలక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా గ్రామాలలో పనుల జాతర

**బీర్ పూర్ ప్రభాత వార్త.**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా శుక్రవారం రోజున అన్ని గ్రామాలలో పనుల జాతర 2025 నిర్వహించబడునని ఎంపీడీవో భీమేష్ తెలిపారు. ఈ పనుల జాతర లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో సోషల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్, సిసి రోడ్లు, గ్రామపంచాయతీ బిల్డింగ్స్, మరియు అంగన్వాడి సెంటర్ల నిర్మాణం మరియు వ్యక్తిగత లబ్దిదారుల కు ఉపయోగపడే బర్లా షెడ్డు లు, గొర్ల షెడ్యూలు, కంపోస్టు పిట్ లు, అజోల్లా పెంపకం, చిన్న పౌల్ట్రీ పారం లు నిర్మాణం మొదలగు పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పైన పేర్కొనబడిన పనులను గుర్తించుట, మంజూరైన వాటికి ముగ్గు పోయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామం లో ఉపాధి హామీ పథకం లో ఎక్కువ రోజు లు పని చేసిన లబ్ధిదారు ను, ప్లాంటేషన్ లో ఎక్కువ రోజు లు పాల్గొన్న వారిని,గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లను సన్మానించుకోవడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు.

# క్రీడా మైదానం ఏర్పాటుకై ఎమ్మెల్యేకు గ్రామ యువత వినతి పత్రం

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త**



జగిత్యాల మండలం రూరల్ చల్గల్ గ్రామంలో క్రీడా మైదానము ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ యువత జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వారి నివాసంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు క్రీడా మైదానం ఏర్పాటు చేయడం ద్వారా యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉంటారని క్రీడలతో స్నేహభావం మానసిక ఉల్లాసం కలుగుతుందని పోటీ పరీక్షల అభ్యర్థులకు సైతం క్రీడా మైదానాలు ఉపయోగపడతాయని పరిసర గ్రామాల యువతకు ఉపయోగకరంగా ఉంటుందని మైదానం ఏర్పాటు చేయాలని వారు కోరారు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సంబంధిత మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకెళ్లి క్రీడా మైదానం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారుఈ సందర్భంగా యూత్ సభ్యులు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు

# పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా కోరుట్ల పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన రాజశ్రీ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని గురువారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ ఏఎస్ఐపదోన్నతి స్టార్ చిహ్నాన్ని అలంకరించి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు. పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.



# బీర్ పూర్ పాఠశాలల మండల స్థాయి టీ.ఎల్.ఏం మేళ

**బీర్ పూర్ ప్రభాత వార్త.**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో పిఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల స్థాయి టి ఎల్ ఏం మేళ గురువారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించినట్టు మండల విద్యాధికారి సిరుప నాగభూషణం తెలిపారు.ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి అధ్యక్షతన మండల రెవిన్యూ అధికారి ఇనాగ్రేట్ చేసి ప్రారంభించాలని తెలిపారు.కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మరియు జ్యూరీ నిర్వాహకులు మరియు వివిధ ప్రాథమిక ప్రాథమికోన్నత ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల, సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించరు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలల నుండి ఉపాధ్యాయులు తీసుకు వచ్చినటువంటి టి.ఎల్.ఎం సామాగ్రిని ఈ మేళాలో ప్రదర్శించడం జరిగింది తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండే వివిధ పరికరాలను ఉపయోగించి బోధనా సామాగ్రి ని ఈ కార్యక్రమంలో ప్రదర్శించరు.జ్యూరీ నిర్వాహకులు వివిధ బోధనా సామాగ్రిని పరిశీలించి మండల స్థాయి నుండి బెస్ట్ టి.ఎల్.ఎం లను ఎంపిక చేసి జిల్లా స్థాయి విద్యాశాఖ కార్యాలయానికి పంపించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమానంతరం బెస్ట్ టి.ఎల్.ఎం తయారుచేసిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సర్టిఫికెట్ ను మండలం ఎంపీడీవో చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి , ఎమ్మార్వో సుజాత, ఎంపీడీవో భీమేష్, కాంప్లెక్స్ ప్రదాన ఉపాధ్యాయులు వివిధ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు.



## ఆత్మకూర్ ఇసుక రీచ్ రద్దు చేయాలి

కలెక్టర్ కు లేఖ వ్రాసిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** మండలంలోని ఆత్మకూర్ గ్రామ పెద్ద వాగులో ఏర్పాటుచేసిన ఇసుక రీచ్ రద్దు చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు లేఖ వ్రాయగా..అట్టి లేఖను అడిషనల్ కలెక్టర్ లతకు గ్రామస్థులు గురువారం జిల్లా కలెక్టరేట్ లో అందజేశారు.ఇసుక రీచ్ పట్ల గ్రామస్తులు వ్యతిరేకంగా ఉన్నారని,ప్రజా విచారణ, పర్యావరణ అనుమతి లేకుండా జరుగుతున్న ఇసుక రవాణా వల్ల గ్రామస్థులు,రైతులకు తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడుతుందని అన్నారు. ఇసుక రవాణాతో పర్యావరణ నష్టమే కాకుండా శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతాయని,జిల్లా యంత్రాంగం జోక్యం చేసుకుని, పర్యావరణ అనుమతులు లభించే వరకు,తక్షణమే అన్ని ఇసుక రవాణా కార్యక్రమాలను రద్దు చేయాలని ఎమ్మెల్యే లేఖలో పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## హెల్త్ కార్డులతో ప్రయోజనాలు ఎన్నో

బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి




మెట్ పల్లి టౌన్ ప్రభాత వార్త

ఆధ్వకేట్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా న్యాయవాదులకు జారిచేయబడ్డ హెల్త్ కార్డులతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి అని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మెట్ పల్లి బార్ అసోసియేషన్ సభ్యులకు 202526 సంవత్సరానికి సంబందించిన హెల్త్ కార్డుల్ని పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇట్టి హెల్త్ కార్డులతో రెండు లక్షల వరకు మెడి క్లెయిమ్ చేసుకోవచ్చని, 10 లక్షల వరకు యాక్సిడెంట్ కవరేజి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ గజేల్లి రామ్ దాస్, ట్రెజరర్ పడిగేలా శ్రీనివాస్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హాఫీజ్, న్యాయవాదులు గంద్ర ప్రవీణ్ రావు, ఏలేటి రామ్ రెడ్డి, బోడ లక్ష్మణ్, పుప్పాల రామ్ భూపాల్, దయ్యా రాజారాం, కట్టా నర్సాగౌడ్, యండి రజాక్, పసునూరి సుదర్శన్, రాంపల్లి జగన్, మ్యాన నరహరి, యండి నయీమ్, గుమ్మడి రాజేశ్వర్, బత్తుల నవీన్, కోలా అశోక్ గౌడ్, మోరపు చిరంజీవి, చింతకుంట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి పనులు పూర్తిగా అయ్యేలా చూడాలి

ఎంపీడీవో సలీం

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం మండలంలోని యామాపూర్ పకీర్ కొండాపూర్ గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జిని ఇబ్రహీంపట్నం ఎంపీడీవో సలీం, రోడ్డు భవనాల శాఖ ఏఈ వైజాగ్ తో కలిసి గురువారం పరిశీలించారు. గత రెండు



రోజులుగా కురిసిన భారీ వర్షాలతో తాత్కాలికంగా వేసిన రోడ్డు కొట్టుకుపోవడంతో రెండు గ్రామాలకు రాకపోకలకు నిలిచిపోయాయి. గ్రామస్తుల అభ్యర్థన మేరకు ఎంపీడీవో అక్కడికి వెళ్లి పరిశీలించి సంబంధిత ఏఈ తో మాట్లాడి పనులు పూర్తిగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఏఇకి సూచించారు. సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి పనిని పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. రానున్న దినాల్లో వర్షాలు ఎక్కువ కురిస్తే రెండు గ్రామాల ప్రజలకు రాకపోకలు నిలిచిపోయి ఇబ్బంది కలిగే అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఈ వరదల వల్ల పంచాయతీరాజ్, పోలీస్ డిపార్ట్మెంట్లు కాపలా ఉండవలసిన పరిస్థితి వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాల తరలింపులో అజాగ్రత్త వహిస్తే ప్రమాదాలు

భారీ విగ్రహాల తరలింపులో విద్యుత్ వైర్లను తాకవద్దు..

వినాయక మండపాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి

ఏడీఈ మనోహర్.

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** వినాయక విగ్రహాల తరలింపులో విద్యుత్ హెచ్టీ లైన్ లు తాకకుండా నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని మెటుపల్లి ఏడీఈ మనోహర్ గురువారం పత్రికా ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాబోయే వినాయక చవితి సందర్భంగా పలు చోట్ల మండపాలు ఏర్పాటు చేసి నిర్వాహకులు వినాయక విగ్రహాలు ఖరీదు చేసి గమ్య స్థానాలకు తరలించే ప్రక్రియలో ప్రస్తుతం నిమగ్నమై ఉన్నారని,ముఖ్యంగా 20 అడుగుల పైగా ఎత్తున్న విగ్రహాల రవాణా కష్టంగా మారిందని,వీటి తరలింపులో విద్యుత్ లైన్ల క్రాసింగ్ ఉన్నచోట వైర్లను తప్పించడానికి వెదురు బొంగులతో ప్రయత్నం చేయడం వల్ల కొన్నిసార్లు షాక్ కు గురై మరణించిన సందర్భాలు ఉన్నాయన్నారు.ఒకవేళ అలాంటి సందర్భాల్లో విద్యుత్ శాఖ స్థానిక సిబ్బందికి సమాచారం అందిస్తే వాహనం దాటే వరకు సరఫరా నిలిపి వేసి సహకరిస్తారన్నారు. గతంలో మే 15 న కోరుట్ల లో ఇద్దరు,ఆగస్టు 17 న రామంతాపూర్ లో 6గురు,ఆగస్టు 18 న కామారెడ్డి లో ఒకరు మృత్యుబారిన పడిన విషయం పరిగణన లోకి తీసుకోవాలని కోరారు.విద్యుత్ లైన్ల పై యువకులకు అవగాహన అవసరం విద్యుత్ నెట్వర్క్ మూడు రకాల లైన్లతో కూడుకొని ఉంటుందని, 33కేవీ,11కేవీ మరియు ఎల్టీ లైన్లు. వాటి ఓల్టేజీని బట్టి ప్రమాద తీవ్రత ఆధారపడి ఉంటుందని తెలిపారు. అన్నీ ఒకే రకమైన లైన్లు అని భావించి కర్రలతో ఎత్తే ప్రయత్నిస్తే 33కేవీ,11కేవీ లైన్లలో మాత్రం తీవ్రమైన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఇకనైనా గణేష్ మండపం నిర్వహకులు ముందు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## వినాయక నవరాత్రులు శాంతియుతంగా నిర్వహించాలి

డిఎస్పీ రాములు.





**మెట్ పల్లి,ప్రభాతవార్త:** గణేష్ మంటపం నిర్వాహకులు వినాయక నవరాత్రులను శాంతియుతంగా నిర్వహించాలని మెటుపల్లి డిఎస్పీ రాములు అన్నారు.పట్టణంలోని పోలీస్ స్టేషన్లో గురువారం పట్టణ,మండల స్థాయి గణేష్ మండపం నిర్వాహకులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, నిమజ్జనం రోజు పోలీసులకు సహకరించాలన్నారు. పరిమితికి మించి డీజే సౌండ్లను పెట్టుకోవద్దని,ఎలాంటి గొడవలకు తావులేకుండా శోభయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.అలాగే మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని,మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు.సిఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. కేబుల్ వైర్లు,విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.గణేశ్ మండపాల ఏర్పాటు,నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోర్టల్లో దరఖాస్తు చేసుకోవాలని,గణేష్ మండపాల వద్ద మద్యం తాగడం,పేకాట ఆడటం,అసభ్యకర నృత్యాలు చేయడం,అన్యమతస్తులను కించపరిచే ప్రసంగాలు చేయడం, పాటలు పాడడటం నిషేధమన్నారు.ఈకార్యక్రమంలో ఎస్ఐ కిరణ్ కుమార్, తహసీల్దార్ నీత, మున్సిపల్ కమిషనర్ మోహన్, ఏఈ రవి,గణేష్, పోలీస్ సిబ్బంది,ఉత్సవ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## ఫిషరీస్ అధ్యక్షుడు మెట్టు సాయికుమార్ కలిసిన పట్టణ గంగపుత్రులు.

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :



తెలంగాణ ఫిషరీష్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ను మెట్పల్లి పట్టణ గంగపుత్ర సంఘం అధ్యక్షులు శంకర ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ లోని ఫిషరీస్ ఆఫీస్ లో కలవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ గంగాపుత్రలకు ఎలాంటి సమస్య వచ్చిన తక్షణమే పరిష్కరించడానికి ముందుంటానని ఎల్లవేళలా అందుబాటులో ఉండి గంగపుత్రులకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి సహకార సంఘం అధ్యక్షులు పర్రె శంకర్, సెక్రెటరీ ఆర్మూర్ గంగన్న, డైరెక్టర్లు పారిపెల్లి కిషన్, ఆర్మూర్ రంజిత్, మరియు గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్ ఐని సన్మానించిన మాజీ ఎంపీపీ దేవేందర్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ గా విధులు నిర్వహిస్తున్న రమేష్ ను మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ గురువారం సన్మానించారు. ఈనెల 15న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్, మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. కాగా ఇబ్రహీంపట్నం తాహసిల్దార్ కార్యాలయంలో మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ రమేష్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయనతోపాటు తహసిల్దార్ వరప్రసాద్, మాజీ జెడ్పిటిసి కొక్కు పురుషోత్తం, రామ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

నంద, కల్పన, సాయి వర్షిని తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతకు సన్మానం

గోదావరిఖని,ప్రభాతవార్త:



సింగరేణి అవార్డు గ్రహీత మాల సంఘం కళా బృందం జిల్లా అధ్యక్షుడు, సింగరేణి కార్మికుడు బొమ్మక వెంకటేశ్వర్లుకు మాల సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మర్రి ఐలయ్య, రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి మాలెం మధు, దేవా వెంకటేశం, జన విజ్ఞాన పరిషత్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఎరుకల లక్ష్మణరావు, మాల సంఘం సమన్వయకర్త నంది నరేష్, కొండ కుమార్, కడమండ శ్రీహరి,మాజీ అధ్యక్షులు పిట్టల వెంకటి, ఎరుకల లింగమూర్తి, లింగయ్య, జన విజ్ఞాన పరిషత్ జూపాక పోశం, ఆనంద్, కొండ సురేష్, దాసరి రామస్వామి, దాసరి రమేష్, నంది నగేష్, నూకల మొండి, దాసరి వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## ప్రభుత్వ పథకాలె స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు పునాది

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*

తంగళ్ళపల్లి మండలం చిన్నలింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి హాజరైన కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలే,స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు పునాదులు అని స్పష్టం చేశారు.ప్రభుత్వం ఇస్తున్న పథకాలు ఇందిరమ్మ ఇండ్లు,సన్న బియ్యం, రేషన్ కార్డు,ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం,రైతు రుణమాఫీ,మహిళలకు పావలా వడ్డీ,10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ తో పట్టు 18 నెలలో ప్రభుత్వంచేసిన అభివృద్ధినిసంక్షేమాన్ని ప్రజలకువివరించాలని స్థానిక కాంగ్రెస్ నాయకులకు తెలియజేశారు.ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి ,జిల్లా కార్యదర్శి సత్తు శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ బైరినేని రాము,మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్,రవీందర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..




## పేదల కడుపు నింపడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

*తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*



.తంగళ్ళపల్లి మండలం కస్బే కట్కూర్ గ్రామపంచాయతీ ఆవరణలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను స్థానిక కాంగ్రెస్ నాయకులు జూపల్లి రాజేశ్వర్ రావ్,పొన్నం లక్ష్మణ్ ల చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద,బడుగు,బలహీన వర్గాల పార్టీ అని,కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతోనే పేదలకు రేషన్ కార్డులు మంజూరు చేసి అండగా నిలవడం జరిగిందని పేర్కొన్నారు.అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని లకు లబ్ధిదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రాజేశ్వరరావు,పొన్నం లక్ష్మణ్,సాయి,లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండల సమస్యలు పరిష్కరించాలని వినతి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



మండలములో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని స్థానిక తహసీల్దార్ ఫారూక్ కు బిజెపి నాయకులు గురువారం విన్నవించారు.బిజెపి మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నాయకులు బస్ స్టాండ్ నుండి పాదయాత్రగా వెళ్లి వినతిపత్రం అందించారు. పెద్ద లింగాపూర్ శివారులో 11/6 కెనాల్ పనులు పూర్తి చేయాలని కోరారు.కృతిమ యూరియా కొరతను నివారించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.అర్హులు అయిన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయాలన్నారు.పలు గ్రామాల్లో ఉన్న బస్టాండ్ ఆవరణంలో మల విసర్జన కొరకు మరుగుదొడ్లు నిర్మించాలని సూచించారు. గ్రామాల్లో మట్టి రోడ్డు వర్షాలకు గుంతల మయం కావడముతో పూడ్చి సరి చేయాలన్నారు. గ్రామాల్లో దోమల బెడద మరియు విష జ్వరాలపై చర్యలు చేపట్టాలని వినతిలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోనాయకులు మేకల మల్లేశం,శ్రీనివాస్,ముత్తక్క,మధుసూదన్ రెడ్డి,హరీష్,బత్తిని స్వామి, నాగసముద్రల సంతోష్,శ్రీనివాస్, చంద్రం,గైని శ్రీనివాస్ గౌడ్ ,పినికాసి అనిల్, కమలాకర్ రావు,పిల్లి వేణుగోపాల్,గుంటి వేణు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పి ఆర్ సి వెంటనే ప్రకటించాలి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*




ఉద్యోగులకు ప్రభుత్వం వెంటనే పి ఆర్ సి ప్రకటించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు రామానాథ్ రెడ్డి పేర్కొన్నారు.సమస్యల సేకరణలో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలలను గురువారం ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని వెంటనే మంజూరి చేయాలనీ కోరారు.అంతే కాకుండా 317 జీవో వల్ల వారి యొక్క సొంత ప్రదేశాలు వదిలేసి దూర ప్రాంతాల్లోని జిల్లాలకు బదిలీపై వెళ్లిన వారిని మళ్ళీ సొంత జిల్లాలకు వెంటనే బదిలీ చేయాలనీ డిమాండ్ చేశారు.ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఏర్పడగానే సిపిఎస్ ను రద్దు చేస్తామని చెప్పిన ప్రభుత్వ పెద్దలు, ఇప్పుడు ఆ అంశాన్ని పట్టించుకో వడం లేదని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల కృష్ణ చైతన్య,గాలిపెల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పావని,మండల అధ్యక్షులు రామ లింగారెడ్డి,లౌద్య శ్రీనివాస్,జిల్లా బాధ్యులు బాలగౌడ్, వెంకట హనుమాన్ గుంటి రవీందర్, కుమారస్వామి, రాజశేఖర్ రెడ్డి లు పాల్గొన్నారు.

## ప్రయాణికులను కాపాడిన డ్రైవర్ తప్పిన ప్రమాదం

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

సిరిసిల్ల డిపోకు చెందిన ఆర్ టీసి బస్ కు గురువారం పెను ప్రమాదం తప్పింది.ఎపి15 జెడ్ 0095 నంబర్ గల బస్ సిరిసిల్ల నుండి 50 మంది ప్రయాణికులతో బయలు దేరింది. వెల్జిపూర్ రహీంఖాన్‌పేట్ మధ్య ముందు చక్రాల రాడు ఒక్క సారి ఊడి పోవడముతో డ్రైవర్ చాకచక్యంగా బస్ ను నిలిపి వేసినట్లు ప్రయాణికులు తెలిపారు.ఒక్క సారిగా ఊపిరి పీల్చుకున్నారు.ప్రయాణికులను ప్రమాదం నుండి కాపాడిన డ్రైవర్ ను ప్రశంశించారు.

## ఘనంగా తీజ్ ఉత్సవాలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



తీజ్ ఉత్సవాలు గంభీరావుపేట మండలం జగదాంబ తండా లో గురువారం సాయంత్రం ఘనంగా జరిగాయి. మొలకెత్తిన నారుతో తాండాకు చెందిన పలువురు మహిళలు తరలివెల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా మాదిరిగానే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తీజ్ ఉత్సవాలను పురస్కరించుకుని బంజారా మహిళల సాంప్రదాయ నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. కార్యక్రమంలో పలువురు బంజారా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు

*వేములవాడ, ప్రభాతవార్త.*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో గురువారం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాస శివరాత్రి సందర్భంగా ఉదయం స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేశారు. స్వామివారి కల్యాణ మండపంలో రుద్రహవనం, పూర్ణాహుతి గావించారు. పూర్ణాహుతి కార్యక్రమంలో ఆలయ ఈవో రాధాబాయి పాల్గొన్నారు.శ్రావణ మాసం మాస శివరాత్రి కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు స్వామివారి దర్శనానికి అధిక సంఖ్యలో తరలి వచ్చారు. భక్తులు పవిత్ర ధర్మ గుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, స్వామివారికి మొక్కులు చెల్లించుకొని క్యూలైన్‌ల ద్వారా దర్శించుకున్నారు. క్యూలైన్‌ల ద్వారా దర్శనానికి 3గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## షాట్ పుట్ లో కె జి బి వి విద్యార్థి ప్రథమం

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

జిల్లా స్థాయి షాట్ పుట్ ఆటలో ఇల్లంతకుంట కె జి బి వి విద్యార్థిని ప్రథమ స్థానం సాధించింది. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఆరె పల్లె కు చెందిన అంగిర్క అర్చిత చిన్నప్పటి నుండి క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని తండి తిరుపతి రావు పేర్కొన్నారు.సిరిసిల్లలో జరిగిన జిల్లా స్థాయి పోటీలో ప్రథమ స్థానం సాధించడం గర్వంగా ఉందని అయన తెలిపారు.



## మహిళల ఆర్థిక ఎదుగుదలతోనే. .సామాజిక పురోగతి. ప్రాజెక్టు డైరెక్టర్

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

సమాజంలో అన్ని రంగాలలో మహిళలు సగానికి పైగా ఉన్నారని, వాళ్లు అర్థికంగా ఎదిగనప్పుడే సమజాంలో పురోగతి సాధ్యమవుతుందని కరీంనగర్ జిల్లా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ వేణుమాధవ్‌రెడ్డి అన్నారు. గురువారం హుజురాబాదద్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వందరోజుల స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో మెప్మా సభ్యుల సర్వసభ్య సమావేశంలో మెప్మా పిడి వేణుమాధవ్‌రెడ్డితో పాటు మున్సిపల్ కమీషనర్ కెంసారపు సమ్మయ్య పాల్గొన్న ఈ సమావేశానికి హుజురాబాద్ మెప్మా ఆధ్వర్యంలో ఉన్న 27 సమాఖ్యలు పొదుపు ద్వారా లాభాల్లో ముందుకు దూసెకెళ్లడం అభినందనీయమని పిడి అభినందించారు. మహిళలు అన్ని రంగాలలో మరింత ముందుకు రావాలని ఆయన కోరారు. మహిళలు ఫుడ్ ప్యాకేజ్ బ్రాండింగ్ చేయాలని ఆయన సూచించారు. ప్రస్తుత తరుణంలో మహిళలు మరిన్ని రంగాలలో ముందడుగు వేయాలని మరింత మందికి ఉపాధి కల్పించాలని ఆయన కోరారు. ప్రతి మహిళ సమాఖ్య ఫుడ్ బ్రాండెండ్ తయారు చేయడం అభివృద్ధికి తొలిమెట్టు అన్నారు. ఈ సమావేశంలో మెప్మా డిఎంసి శ్రీవాణి, మున్సిపల్ మేనేజర్ రావుల భూపాల్‌రెడ్డి, టిపిఓ ఆశ్విని గాంధీ, టిఎంసి మల్లీశ్వరి, స్త్రీనిధి మేనేజర్ అనిల్, సిఎల్ఆర్పిలు రమాదేవి, స్వరూప, పట్టణ సమాఖ్య ఓబిలు అధ్యక్షులు స్రవంతి, కార్యదర్శి కళ్యాణి, కోశాదికారి నాజియాలతో పాటు పలువురు ఆర్పిలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

*వలిగొండ ఆగస్ట్ 21 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గూడు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించేగా గురువారం మండలంలోని నాతాల గూడెం గ్రామంలో జూకంటి మనోహర లింగస్వామిల గృహాన్ని భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించి, గృహప్రవేశం చేయించి దంపతులకు పట్టు వస్త్రాలు అందజేశారుకార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు పూర్తి చేయాలి

**సోషల్ మీడియా పోస్టులపై జిల్లా పోలీసుల ప్రత్యేక నిఘా**

**వాస్తవాలను తెలుసుకోకుండా పోస్టులను ఫార్వర్డ్ చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం**

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టం చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు.ఈ నెల 27వ తేదీన ప్రారంభం కానున్న గణేష్ ఉత్సవాలకు, సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ డిఎస్పీలు, సి.ఐ లతో గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుపుకొనే అతి పెద్ద ఉత్సవాల్లో ఒకటైన గణేష్ ఉత్సవాలు ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో, ఎస్.ఐ లు, ఇన్ స్పెక్టర్లు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షి ంచాలన్నారు. గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. డయల్ 100 కు



వచ్చే కాల్స్ ను ప్రత్యేక శ్రద్ధతో పరిగణించాలన్నారు. సీసీటీవీలపై దృష్టి సారించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మండపాల్లో, శోభాయాత్ర లో డిజె ఏర్పాటుకు అనుమతి లేదని మండపం నిర్వాహకులు, కమిటీలకు అధికారులు వివరించి చెప్పాలని సూచించారు. ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న గణేష్ మండపం నిర్వాహకుల కమిటీ వివరాలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గణేష్ మండపం దగ్గర విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేయాలని సూచించారు. వినాయక మండపాల దగ్గర ఎటువంటి సమస్యలు, ఘర్షణలు లేకుండా చర్యలు చేపట్టాలని, సమస్యాత్మక ప్రాంతాలు వుంటే బందోబస్తును పెంచాలని సూచించారు. అవసరమైన ప్రదేశాల్లో ప్రత్యేక పికెట్ ఏర్పాటు చేయాలన్నారు. గణేష్ శోభయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పటిష్టమైన పోలీసులతో బందోబస్తు, నిమజ్జనోత్సవానికి అవసరమైన స్విమర్స్, నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుపై సంబంధిత శాఖల సమన్వయంతో నిమజ్జనాన్ని విజయవంతం చేసేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. వాస్తవాలను తెలుసుకోకుండా సోషల్ మీడియా లో పోస్టులను ఫార్వర్డ్ చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాంసామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై, వాస్తవాలను తెలుసుకోకుండా అట్టి పోస్టులను ఫార్వర్డ్ చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్పీ తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజ నిజాలు తెలుసుకోకుండా ఎట్టి పరిస్థితుల్లో అట్టి మెసేజ్లను ఫార్వర్డ్ చేయకూడదని సోషల్ మీడియా పై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సోషల్ మీడియా విభాగం ప్రతి పోస్ట్ ను నిశితంగా పరిశీలించడం జరుగుతుందని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులను వాట్సాప్ మరియు ఫేస్బుక్ ల ద్వారా చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయడం తో పాటు బైండోవర్ చేయడం జరిగింది అని తెలిపారు. కావున సామాజిక మాధ్యమాల్లో వచ్చే పోస్టుల పై ఎలాంటి అనుమానాలైనా సందేహాలైన జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని ప్రజా భద్రత ,లా !! ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ప్రజలు శాంతి యుత జీవనం గడిపేల చూడడం జగిత్యాల జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ యొక్క సమావేశం లో డి ఎస్పీలు రఘు చందర్, రాములు , ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, సి.ఐ లు, అనిల్ కుమార్,సుధాకర్ ,కరుణాకర్ , పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు

**జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల అర్బన్ 2బిహెచ్ కే కాలనీలో మౌలిక వసతుల రూపకల్పనలో భాగంగా గురువారం అంగన్వాడీ కేంద్రం బస్తీ దవఖాన ప్రాథమిక పాఠశాల మరియు వీధి దీపాల ఏర్పాటు చేశారు. సుమారు 2000 కుటుంబాలు నివసిస్తున్న అర్బన్ 2 పి హెచ్ కే కాలనీలో మౌలిక వసతుల లేమి దృష్టిని గమనించిన శాసనసభ్యులు సంజయ్ కుమార్ వారి యొక్క నిరంతర కృషి వల్ల జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ప్రతిపాదనలు ద్వారా మంజూరు కాబడిన అంగన్వాడీ కేంద్రము,బస్తీ దవఖానా,. ప్రాథమిక పాఠశాలను గౌరవ శాసనసభ్యులు సంజయ్ కుమార్ ప్రారంభించారు .ఇట్టి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత తో పాటు జిల్లా వైద్య శాఖ అధికారి ప్రమోద్ డాక్టర్ ప్రమోద్ జిల్లా విద్యాశాఖ అధికారి రాము మున్సిపల్ కమిషనర్ స్పందన జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్ జిల్లా గృహ నిర్మాణ అధికారి ప్రసాద్ వారి వారి సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా 4500 గృహాల నిర్మాణం చేపట్టి పూర్తి గావించడం జరిగిందని, ఇందులో ఉండే నివాసితులందరికీ మౌలిక వసతులు కల్పించడానికి తనవంతు కృషి ఎప్పుడు ఉంటుందని ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని, అన్నీ కూడా రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తూ ముఖ్యంగా ప్రారంభించిన అంగన్వాడీ కేంద్రం, తల్లులకు గర్భవతులకు మరియు పిల్లలకు అదనపు పోషకాహారాన్ని అందిస్తుందని ఇట్టి అవకాశాన్ని అందరూ



ఉపయోగించుకోవాలని అలాగే బస్తీ దవఖానాలో అందరికీ కూడా 30 సంవత్సరాల దాటిన పై వారందరికీ కూడా నిత్యం బీపీ షుగర్ లాంటి పరీక్షలు నిర్వహిస్తారని మరియు మందులు ఇవ్వడం జరుగుతుందని, అలాగే ఇతరత్రా వ్యాధులకు సంబంధించినవి కూడా ఆసుపత్రి లో చూపెట్టుకోవాలని కోరుతూ మరి ఇన్ని కుటుంబాలు ఇక్కడ నివసిస్తున్న దృష్ట్యా వారి పిల్లలకి విద్యాబుద్ధులు అందాలనే ఉద్దేశంతో ప్రాథమిక పాఠశాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు వీటిని ఇప్పుడు క్వార్టర్స్ లో నిర్వహిస్తున్నామని వీటన్నిటి కూడా పక్క భవనాలు నిర్మించడానికి సమయం పడుతున్నందున, వీరి సేవలు కాలనీవాసులకు అందాలని ఉద్దేశంతో తాత్కాలికంగా ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఇదే కాకుండా ఇంకా రెండు అంగన్వాడీ కేంద్రాలను త్వరలో ప్రారంభిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ శ్రీమతి బిఎస్ లత గారు మాట్లాడుతూ కాలనీలో ఉన్న నివాసితులు అందరూ కూడా ఈరోజు ప్రారంభించుకున్న అన్ని కేంద్రాల ద్వారా వారి సేవలను ఉపయోగించుకోవాలని వాటికి సంబంధించిన కమిటీలు ఏర్పాటు చేసుకొని రాష్ట్రంలోనే ఆదర్శ కాలనీగా వర్ధిల్లాలని కోరుతూ ముఖ్యంగా తల్లులు తమ పిల్లల పెంపకంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. సెల్ఫోన్ వల్ల ఉన్న ఎఫెక్టుల గురించి తెలియజేస్తూ పిల్లలను ఎలా మచ్చిక చేసుకోవాలి వారికి ఎలా పోషణ ఆహారం అందించాలి. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఇచ్చే పోషణా పోషణకు సద్వినియోగం చేసుకోవాలని అలాగే అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పూర్వ ప్రాథమిక విద్యను పిల్లలు తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రంలో మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలను చేర్చాలని ప్రైవేటు స్కూళ్లకు పంపకుండా అక్కడ డబ్బులు ఇచ్చి మరీ విద్యార్థులు నేర్చుకుంటారని కానీ ఇక్కడ అంతకంటే ఉన్నతమైన విద్యను ఉచితంగా నే ఇవ్వడమే కాకుండా పోషకాహారాన్ని అందిస్తారని ఈ సందర్భంగా తెలియజేస్తూ ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రతను కాపాడుటలో మీరందరూ కృషి చేయాలని తడి చెత్త పొడి చెత్త వేరు చేయాలని తడి చెత్తను కంపోస్టుగా మార్చి మున్సిపాలిటీకి అప్పజెప్పాలని ఈ సందర్భంగా తెలియజేశారు అలాగే పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సామాజిక పరిశుభ్రత కూడా కాపాడాలని విషయంగా తెలియజేశారు , వివరంగా విశదీకరించారు తర్వాత ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు ఎమ్మెల్యే తెలియజేస్తూ అందరూ కూడా కాలనీలో సత్యసుతో ఉండి అన్నీ కూడా పరిష్కరించుకోవడానికి సమయం ఇవ్వాలని తెలియజేశారు.

## జగిత్యాల వార్త

# సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



విశ్వహిందూ పరిషత్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్యాలయంలో గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని గత సంవత్సరం పట్టణంలోని గణేష్ మంటపాలకు జగిత్యాల మున్సిపల్ వారు గణేష్ మంటపాలకు ప్రతి వార్డు మంటపాలకు మొరం పోసి మున్సిపల్ బ్లేడు బండితో చదును చేశారని ఈ సంవత్సరం గణేష్ మంటపాలకు మొరం పోపించగలరని ప్రతి మంటపం వద్ద సానిటరీ సదుపాయాలు కల్పించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కీ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జిట్టవేణి అరుణ్ కుమార్, కార్యదర్శి ఎదురుగట్ల వరంధాం,విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్,జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్, బిట్టు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో పోషక తోటల నిర్వాణపై శిక్షణ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల జిల్లాలోని 1065 అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు బాలింతలు మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ఇచ్చే ఒకపూట భోజనంలో పోషక సమృద్ధి చేయాలనే ఉద్దేశంతో మొదటగా 107 కేంద్రాల్లో పోషన వాటికలు నిర్మించి వాటిలో పండించిన కూరగాయలతో గర్భిణీలు బాలింతలకు హాజరవుతున్న వారికి ఒక్కపూట భోజనాన్ని ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో పోషణ వాటికలు నిర్మించాలని కమిషనర్ ఉత్తర్వుల మేరకు జగిత్యాల మండలం రూరల్ వంజరిపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో జిల్లాలో ఉన్న సూపర్వైజర్లకు సిడిపిఓ లకు జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు శ్యాం ప్రసాద్ స్వాతి అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ లందరికీ పోషణ వాటికకు సంబంధించిన నేల చదును ఎరువులు ఎలా తయారు చేసుకోవాలి దానికి ఎంత లోతు తవ్వుకోవలి ఎలా నేర్పాలి అందులో అడుగు మందుతో పాటు పశువుల పెంట తర్వాత వర్మి కంపోస్టు కోకోపీట్ ఏ రకంగా కలపాలి ఎంత ఎత్తులో మొదలు తయారు చేసుకోవాలి విత్తనాలు ఎంత మోతాదులో నాటాలి ఇలాంటి విషయాలు ప్రయోగాత్మకంగా వివరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపర్వైజర్ లందరికీ జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ జిల్లాలోని మంజూరు కాబడిన అన్ని పోషణ వాటికల్లో ఈ విధంగా పోషణ వాటిక ఏర్పాటు చేసి ప్రతి మండల కేంద్రంలో పోషణ వాటిక ఏర్పాటు చేయడానికి ప్రతి మండల కేంద్రంలో సూపర్వైజర్లు గుర్తించబడిన అంగన్వాడీ కేంద్రాల టీచర్లతో ఈ రకంగా ప్రయోగాత్మక శిక్షణ ఇచ్చి వారంలో ఏర్పాటు చేయాలని సూచన చేశారు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా లోని సిడిపిఓలు సూపర్వైజర్లు ఎఫ్ ఆర్ వో పాల్గొన్నారు



## బాల భరోసా సర్వే పకడ్బందీగా చేపట్టాలి: ప్రత్యేక అవసరాలున్న పిల్లలను గుర్తించాలి

**– కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

బాల భరోసా కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఐదు సంవత్సరాలలోపు పిల్లల సర్వేను పకడ్బందీగా చేపట్టాలని, తద్వారా ప్రత్యేక అవసరాలున్న వారిని గుర్తించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల భరోసా కార్యక్రమంపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురు వారం సమావేశం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదుసంవత్సరాల లోపు గల సుమారు 42 వేల మంది పిల్లల సర్వేను అంగన్వాడీ టీచర్లు, ఆర్.బి.ఎస్.కే సిబ్బంది చేపట్టారని తెలిపారు. 42 అంశాలతో కూడిన ప్రశ్నావళిని పూర్తి చేశారని, అయితే ఈ సర్వేను మరొకసారి సరి చూడాలని తెలిపారు. సర్వే సరిగ్గా చేయకపోతే




ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను గుర్తించలేక పోతామని, తద్వారా వారికి ప్రభుత్వం అందించే వివిధ సేవలకు దూరమవు తారని అన్నారు. ప్రభుత్వం నుంచి బాల భరోసా కార్యక్రమానికి సంబంధించి పూర్తి మార్గదర్శకాలు వచ్చాక ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల కోసం చేపట్టాల్సి న కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని తెలిపారు. ఆర్ బి ఎస్ కే సిబ్బంది టీం వారీగా సర్వేను పునః పరిశీలించాలన్నారు.



భవితా కేంద్రాల్లోని ఐఆర్పీలు సైతం ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల వివరాలు సేకరించాలని అన్నారు. అతిగా బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని ఎన్ఆర్సి సెంటర్ కి రిఫర్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి సాజిత, పిఓ సనా, సిడిపివోలు సబిత, శ్రీమతి, నర్సింగారాణి, సుగుణ, ఐసిడిఎస్, ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

## వివాహిత మృతిపై ఏసీపీ విచారణ

**మానకొండూర్: ప్రభాతవార్త:**



మండలంలోని గంగిపల్లి గ్రామంలో ఇటీవల ఓ వివాహిత ఉరి వేసుకుని మృతి చెందగా, గురువారం సాయంత్రం కరీంనగర్ రూరల్ ఏసీపీ జి.విజయ్ కుమార్ గంగిపల్లికి చేరుకొని వివాహిత మృతిపై విచారణ జరిపారు. శంకరపట్నం మండలం మెట్పల్లికి చెందిన హేమలతను గంగిపల్లి గ్రామానికి చెందిన చలిగంటి నాగయ్యకు ఇచ్చి 2020 లో వివాహం జరిపించారు. కొంతకాలం తర్వాత హేమలతకు బాబు జన్మించాడు. జులై 31న హేమలత తన ఇంట్లో ఉరివేసుకుని మరణించింది. వివాహిత తల్లి సమ్మక్క అనుమానం వ్యక్తం చేస్తూ హేమలత భర్త, అత్త, ఆడపడుచులపై మానకొండూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేశారు. గురువారం సాయంత్రం ఏసీపీ విజయ్ కుమార్ గంగిపల్లికి చేరుకొని విచారణ జరిపారు. ఏసీపీ వెంట మానకొండూర్ సిఐ బి.సంజీవ్ ఉన్నారు.

## కనువిందుగా మస్తు మజా కార్యక్రమం

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**



మహిళలను ఆనందపరచడానికి నిర్వహించే మస్తు మజా కార్యక్రమం కరీంనగర్ లో అందరికి కనువిందు చేసింది. హైదరాబాద్ దూరదర్శన్ ఛానల్ కి సంబంధించిన ప్రోగ్రాం అధికారులు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో మస్తు మజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం కొత్తపల్లి మండలం చింతకుంటలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించగా మహిళలు పాల్గొని సందడి చేశారు. ఇదంతా ఒక ఎపిసోడ్ గా చిత్రీకరించి రానున్న రోజుల్లో యాదగిరి ఛానల్ ద్వారా ప్రసారం చేస్తామని ప్రోగ్రాం ప్రొడ్యూసర్ గీత తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొడ్యూసర్ శ్రీనివాస్, కుమారి, లైటింగ్ అసిస్టెంట్ మోహద్, అహ్మద్, శ్రీనివాస్, కెమెరామెన్ రవీంద్ర కుమారస్వామి, ఆడియో ఇంజనీర్ రవీంద్ర కుమార్, మురళి పాల్గొన్నారు.

## మంచికట్ల శ్రీకాంత్ కు డాక్టరేట్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

నగరంలోని సప్తగిరి కాలనీ కి చెందిన మంచికట్ల శ్రీకాంత్ కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టాను పొందినట్లు ఒక ప్రకటనలో గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టరేట్ అందుకున్న శ్రీకాంత్ ను తల్లి భాగ్యలక్ష్మి, భార్య ఉషారాణి, కుటుంబ సభ్యులు సునీత, సహస్ర , ధృవికలు, బంధుమిత్రులు అభినందించారు.

## నూతన పార్క్ ప్రారంభోత్సవం, అన్నప్రసాద వితరణ షెడ్కు శంకుస్థాపన

**గోదావరిఖని, ప్రభాతవార్త :**



18 మెగవాట్ల ఓల్డ్ పవర్ హౌస్ సమీపంలోని శ్రీ దుర్గామాత దేవాలయం వద్ద నూతన పార్క్ ప్రారంభోత్సవం, అన్నప్రసాద వితరణ షెడ్కు శంకుస్థాపన కార్యక్రమాలు సింగరేణి ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్ అధ్యక్షతన గురువారం జరిగాయి. ముఖ్య అతిథులుగా సింగరేణి డైరెక్టర్ డి.సత్యనారాయణ, వారి సతీమణి హరిణి సత్యనారాయణ హాజరయ్యారు. డైరెక్టర్ దంపతులను అమ్మవారి సన్నిధిలోకి వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం డైరెక్టర్ దంపతులు అమ్మవారికి అర్చన, అభిషేకం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రాజీవ్ రహదారి పక్కన నూతనంగా చేపట్టిన పార్కులో మొక్కలు నాటి ప్రారంభించారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న అన్నప్రసాద వితరణషెడ్కు శంకుస్థాపన చేశారు. తదనంతరం ఆలయ ఆవరణలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ నూతనంగా తీర్చిదిద్దిన పార్కును సుమారు 5 లక్షల అంచనా వ్యయంతో వివిధ రకాల ఫల, పుష్పాది మొక్కలతో చూపరులకు ఆహ్లాదకరమైన వాతావరణంతో ఉట్టి పడేలా దుర్గ మాత అమ్మవారి దర్శనానికి వచ్చు భక్తులు, రాజీవ్ రహదారి ప్రక్క రోడ్డు నుండి వెళ్ళు వాహన దారులకు, పాదచారులకు ఈ పార్క్ ఎంతో సేదా తీరుటకు ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎంఓఎఐ నాయకులు మల్లేష్, ఎస్ఓటూజీఎం జీఎం ఆంజనేయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డిజీఎం ఫైనాన్స్ ధనలక్ష్మి భాయి, ఏజెంట్స్ చిలక శ్రీనివాస్, ఎల్.రమేష్, ఏరియా ఇంజనీర్ రమేష్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హన్మంతరావు, అధికారులు బీమా జితేందర్ సింగ్, కర్ణ, వరప్రసాద్, నాగేశ్వరరావు, లక్ష్మి రాజు, వీరా రెడ్డి, సాంబశివరావు, ఆలయ కమిటీ సభ్యులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కడుపులో క్యాన్సర్ వ్యాధి తో యువకుడి మృతి

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

చిగురుమామిడి మండలం లంబాడిపల్లి గ్రామానికి చెందిన యువకుడు



క్నాట శివరాజ్ రెడ్డి (29) కడుపులో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ గురువారం రోజున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత కొద్ది రోజుల నుండి ఆకలి మందగించిన కారణం చేత మృతుడిని హాస్పిటల్ తీసుకువెళ్లి పరీక్షలు చేయించగా కడుపులో క్యాన్సర్ వ్యాధి సోకినట్లు అది కాస్త ప్రాణాంతకం కావడం తో చనిపోయినట్లు వారు తెలిపారు. అత్యంత చిన్న వయస్సులో మరణించడం వలన వారి కుటుంబంలో తీరని శోకాన్ని నింపింది. మృతుడి అంతిమయాత్ర ఊరేగింపులో వందలాది మంది గ్రామస్తులు దహన సంస్కారం లో పాల్గొని మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి, సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. గ్రామం లో ఇలాంటి సంఘటన పునరావృత్తం కావద్దు భగవంతుడా అని గ్రామస్తులు సైతం రోదించిన తీరు పలువురిని కంట తడి పెట్టించింది. ఎదిగిన కొడుకు అకాల మరణంతో తల్లి, తండ్రి స్పృహ తప్పడంతో ప్రథమ చికిత్స అందించడం వలన వారి ఆరోగ్యం మాములు స్థితికి రావడం తో అందరు ఊపిరి పీల్చుకున్నారు.

# కరీంనగర్ వార్త

## నగరంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**




కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు తెలంగాణలోని మేడ్చల్కు చెందిన 99వ రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బెటాలియన్తో కలిసి, సున్నితమైన ప్రాంతాల్లో గురువారం ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ ప్రజలకు భరోసా కల్పించడం, భవిష్యత్తులో శాంతి భద్రతలను పెంపొందించడం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా చేసే అవాంఛనీ య సంఘటనలను నివారించడం రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బందికి ఆ ప్రాంతాలపై అవగాహన పెంచడం అని తెలిపారు. ఈ సందర్భంగా రాపిడ్యాక్షన్ఫోర్స్, స్పెషల్ యాక్షన్ టీమ్ సిబ్బందితో కలిసి నగరంలోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీ చౌక్, నాకా చౌక్, హుస్సేనిపుర, ఓల్డ్ బైపాస్, మారుతి నగర్, బోట్ చౌక్ , కమాన్ చౌక్ వంటి ముఖ్య ప్రాంతాల గుండా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా, వీరు ముఖ్యమైన ప్రాంతాలలో గస్తీ నిర్వహించడంతో పాటు బహిరంగ ప్రదేశాలను సందర్శించారు. స్థానిక పెద్దలు, శాంతి కమిటీ సభ్యులు , పౌర సమాజ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించారు. భవిష్యత్తులో ఏదైనా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ఎదుర్కోవడానికి మాక్డ్రిల్స్ నిర్వహించారు. శాంతి భద్రతలను కాపాడటానికి ఈ కార్యక్రమం ఒక ముందస్తు చర్య అని కమీషనర్ వివరించారు. ఈ కార్యక్రమం వల్ల ప్రజలకు భద్రత కల్పించడంలో పోలీసుల చిత్తశుద్ధిని, సన్నద్ధతను తెలియజేస్తుందని ఆయన పేర్కొన్నారు.

## బ్యాంకులో రుణం కోసం, సీఈవో లంచం డిమాండ్

**కేడిసిసీబి సీఈఓపై చర్యలు తీసుకోవాలి**

**సింగిల్ విండో డైరెక్టర్ సుధ గోని తిరుపతి**

**మానకొండూర్: ప్రభాతవార్త:**



ఋణం మంజూరు కోసం లంచం డిమాండ్ చేసిన కెడీసీసీబీ సీఈఓపై చర్యలు తీసుకోవాలని మానకొండూర్ సింగిల్ విండో డైరెక్టర్ సుదగోని తిరుపతి డిమాండ్ చేశారు. మానకొండూర్ సొసైటీలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన సొసైటీ చైర్మన్, డైరెక్టర్లతో కలిసి మాట్లాడారు. చెంజర్ల గ్రామానికి చెందిన లింగయ్య అనే రైతు భూమిని మార్ట్ గేజ్ చేసుకుని ఋణం ఇవ్వడం లేదని ఆరోపించారు. రూ.50 వేలు ఇస్తేనే ఋణం మంజూరు చేస్తామని కరీంనగర్ కెడీసీసీబీ సీఈఓ, మానకొండూర్ కెడీసీసీబీ మేనేజర్ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లంచం అడిగిన కెడీసీసీబీ అధికారులపై చర్యలు తీసుకోవాలని తిరుపతి డిమాండ్ చేశారు. సమావేశంలో చైర్మన్ గోవిందరెడ్డి, డైరెక్టర్లు వాల అంజుత్ రావు, మాడ తిరుపతి రెడ్డి, మీస సత్యనారాయణ, అనంతరెడ్డి ఉన్నారు.

# హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన.. ఓడితల ప్రణవ్

సమస్యలను ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ నర్సింహ దృష్టికి తీసుకెళ్లా..





**జమ్మికుంటహుజూరాబాద్, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రులపైన అన్ని వర్గాల ప్రజలకు మరింత నమ్మకం కలిగించేలా వైద్యం కొరకు ఆసుపత్రులకు వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆసుపత్రి సూపరిండెంట్‌తో పాటు సిబ్బంది అన్ని రకాల చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధానత్యనిస్తుందని ఆసుపత్రికి వచ్చేదే పేద, మధ్య తరగతి కుటుంబాల ప్రజలని, వారి పట్ల ప్రేమ అనురాగం ఆప్యాయతలు కనబర్చాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు వైద్యులకు సూచించారు. గురువారం హుజురాబాద్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి పలు వార్డులలో చికిత్స పొందుతున్న రోగులను ఆయన పరామర్శించారు. వారికి అందుతున్న వైద్యసేవలు, మందులు, ఆహారంపై అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది పట్ల రోగులకు ఎమైన నిర్లక్ష్యం, అసౌకర్యం కలుగుతున్నాయా అంటూ బెడ్‌పై పడుకున్న రోగులను అడిగి తెలుసుకున్నారు. ఇంత పెద్ద ప్రాధాన ఆసుపత్రిలో ఇంక రోగులు ఆసుపత్రిపై నమ్మకంతో వచ్చేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ వర్షాకాల ప్రభావం వల్ల సీజనల్ వ్యాదులు ప్రభలుతున్నాయని వాటి భారిన ప్రజలు పడకుండా ఆశవర్కర్లు, ఎఏన్ఎంలు, సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయిలో ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని, ప్రతి కుటుంబంలో కాచి చల్లార్చే మంచి నీటిని తాగేలా ప్రజలకు సూచనలు చేయాలని, ముఖ్యంగా ఈ సీజన్‌లో ఆకు కూరలు, మాంసం లాంటి ఆహార పదార్థాలకు ప్రజలు దూరంగా ఉండేలా వైద్యులు ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు. ఆసుపత్రిలో మరిన్ని మెరుగైన సదుపాయాల కోసం ఆసుపత్రిలోని సమస్యల పట్ల రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహా దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పరిశుభ్రతపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించా లన్నారు. ఈ కార్యక్రమంలో ప్రణవ్ వెంట ఆసుపత్రి సూపరిండెంట్ నల్ల నారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సుంకరి రమేష్, సందమల్ల నరేష్, శ్రీనివాస్‌లతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# రైతులకు డబ్బులు చెల్లించని విత్తన కంపెనీల పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

## -- పాక్స్ చైర్మన్



**వీణవంక, ప్రభాత వార్త:** రైతులు శ్రమించి పండించిన వరి ధాన్యానికి డబ్బులు చెల్లించని కావేరి సీడ్స్, పాటూరి తదితర కంపెనీ యజమాన్యాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వీణ వంక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు మావురపు భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశాడు. గురువారం ఆయన ప్రభాత వార్త తో మాట్లాడుతూ కరీంనగర్, వరంగల్ జిల్లాలలోని అనేక ప్రాంతాలలో కావేరి, పాటూరి తో తదితర కంపెనీలు ఆడ, మగ సీడ్స్ ను తమ కంపెనీ ప్రతినిధుల ద్వారా రబీ సీజన్ లో గ్రామాల్లో రైతుల ద్వారా వేలాది ఎకరాల్లో సాగు చేయించారు. సాగుచేసే రైతులకు పై విత్తనాల ద్వారా అధిక దిగుబడి వస్తుందని, చెప్పిన టార్గెట్ ప్రకారం రాని ఎడల ప్రతి ఎకరాకు 75 నుండి 85 వేల రూపాయలు ఇస్తామని, కొన్ని ప్రాంతాలల్లో ఒప్పంద పత్రాలు అందజేశారు. మరి కొన్ని ప్రాంతాలలో ఆర్గనైజర్ల విశ్వాసం తో సాగు చేశారు. కానీ కావేరి సీడ్స్ తో పాటు తదితర కంపెనీ ల విత్తనాలతో సాగు చేసినా రైతులకు కంపెనీ లు ఇచ్చిన హామీ మేరకు దిగుబడి రాకపోవడంతో గత నాలుగు నెలల నుండి ఒప్పందం ప్రకారం అందజేస్తామని చెప్పి రైతులను తమ ఇండ్ల చుట్టూ తిప్పుకొంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటల పై వేలాది రూపాయలు పెట్టినా రైతులకు తగిన దిగుబడి రాక పోవడంతో పాటు మరోపక్క మూలిగే నక్క పై తాటి పడ్డ చందంగా రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. కావేరి సీడ్స్ సాగు చేసిన రైతులకు డబ్బులు చెల్లించే కాలం దాటిన ఇవ్వక పోవడంతో సహనం కోల్పోయిన రైతులు డబ్బులు చెల్లించాలని శంకర పట్నం, మొలంగూరు లోని ప్లాంట్ వద్ద రైతులు, ఆర్గనైజర్లు ధర్నా చేసిన యాజమాన్యం పట్టించుకోకుండా నిర్లక్ష్య ధోరణి పై తీవ్రంగా మండిపడ్డాడు. కానీ కావేరి సీడ్స్ యాజమాన్యం బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆ ప్రభుత్వ అండ దండలతో రైతులకు కోట్లాది రూపాయలు దగా చేసిందన్నారు. అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల అందండలతో రైతులను మోసం చేస్తుందని ఆయన తీవ్రంగా విమర్శించాడు. రైతులకు ఒప్పందం ప్రకారం చెల్లించకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో ప్లాంట్ ను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

### -- సన్న రకాల బోనస్ ను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి... ప్యాక్స్ చైర్మన్

రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ లో రైతులు పండించిన సన్న రకాలను కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసి నేటి వారి ఖాతాల్లోకి జమచేయక పోవడంతో రబీ , ఖరీఫ్ సీజన్ లలో పంటల పెట్టుబడికి ఇబ్బందు లేదు కొంటున్నారని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బోనస్ చెల్లించి రైతులను ఆదుకోవాలని సింగిల్ విండో చైర్మన్ మావురపు భాస్కర్ రెడ్డి కోరాడు.

# ఇద్దరికి 3 సంవత్సరాల కఠిన కారగార శిక్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త:

గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు 3 సంవత్సరాల కఠిన కారగార కైజెలు శిక్షతోపాటు ఒక్కొక్కరికి రూ.5 వేల జరిమానా విధిస్తూ పెద్దపల్లి జడ్జి కె.సునీత తీర్పు ఇచ్చారు. పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ బసంతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 04.07.20న సయ్యద్ సలీం, అమరదీప్ కుమార్‌లు నిజామాబాద్‌లోని గుర్తు తెలియని వ్యక్తి వద్ద నుంచి 2కేజీల గంజాయిని రూ.10వేలకు కొని చిన్ని చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి ఒక్కొక్క ప్యాకెట్‌ను రూ.150 నుంచి 200లకు విక్రయించేందుకు బొంపల్లి గ్రామంలో తిరుగుతుండగా వారిని బసంతనగర్ పోలీసులు పట్టుకున్నారు. అప్పటి ఎస్ఐ జాని పాషా కేసు నమోదు చేయగా, పెద్దపల్లి సిఐ ఎ.ప్రదీప్ కుమార్ కేసును పరిశోధన ప్రారంభించి, విచారణ చేసి నేరస్తులను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపారు. తదుపరి నేర పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఇరువురి వాధనలు విన్న జడ్జి కె.సునీత నేరం రుజువు కావడంతో ఈ శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు. నేరస్తునికి శిక్ష పడడానికి ముఖ్యపాత్ర వహించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాదం రమేష్, సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మల్లేష్, కోర్టు హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, సిఎంఎస్ పి.కోటేశ్వర రావులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అభినందించారు.


# జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు విద్యాధికారికి వినతి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలలు, ఒకేషనల్ జూనియర్ కళాశాలల్లో తనిఖీ చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ బోర్డ్ విద్యాధికారి కల్పనకు ఆలిండియా స్టూడెంట్ బ్లాక్ (ఎఐఎస్‌బి) జిల్లా కన్వీనర్ ఈర్ల రామచందర్ గురువారం వినతి అందజేశారు. ప్రతి కళాశాలను తనిఖీ చేసి నియమ నిబంధనలు పాటించని కళాశాలలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కనీస వసతులు లేని కళాశాలలో ఎన్నో ఉన్నాయని, అలాంటి కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# హుజూరాబాద్ వార్త



# వర్షాకాల వ్యాధుల నివారణకు వైద్య శిబిరం

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అవగాహన, చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక ఎంజెపి బాలుర పాఠశాలలో, ఎస్సీ కాలనీలో నిర్వహించారు. ఈ శిబిరంలో విద్యార్థులకు, స్థానికులకు వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. అంతేకాకుండా వారికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు, డాక్టర్ రమ్య, ఎంజెపి బాయ్స్ హెడ్ మాస్టర్ హెచ్ఈఓ రవీందర్, పిహెచ్ఎన్ లీలావతి, హెల్త్ సూపర్‌వైజర్ వెంకట రమణా రెడ్డి, హెల్త్ అసిస్టెంట్స్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు చురుకుగా పాల్గొన్నారు. వారు ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. అలాగే వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కూడా తెలియజేశారు.

# మార్వాడీల పెత్తనం పై బంద్ కు విశ్వకర్మల మద్దతు

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:




విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షులు తాటికొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ తెలంగాణ సమాజం పై మార్వాడీలు పెత్తనం చలాయిస్తూ కులవృత్తులకు స్థానం లేకుండా చేస్తున్నారని, మార్వాడి వ్యాపారాలు చేసే వ్యాపారాల వల్ల విశ్వకర్మల వృత్తి పూర్తిగా దెబ్బతింటున్నదని అన్నారు. మార్వాడీలు విశ్వకర్మల వృత్తిని కబళిస్తున్నారని, దీంతో తమ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందన్నారు. మార్వాడీలు అన్ని రకాల వ్యాపారాలు చేస్తూ నాణ్యత లేని నాసిరకం వస్తువులు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. దీంతో ఈ ప్రాంత వ్యాపారుల వ్యాపారాలు క్షీణించడానికి కారకులవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన ప్రాంతం మన వ్యాపారం అనే నినాదంతో ముందుకు పోవాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. మార్వాడీల గో బ్యాక్ ఉద్యమానికి ఓయూ జేఏసి ఆధ్వర్యంలో శుక్రవారం ఇచ్చిన రాష్ట్ర బంద్ కు విశ్వకర్మల మద్దతు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో విశ్వకర్మ సంఘం నాయకులు నందగిరి శ్రీనివాస్, రాంపల్లి బిక్షపతి, రావుల వేణు, వేమునూరి శ్రీనివాస్, చల్లూరి రఘు, బాణాల సత్యం, వివేకానంద చారి, బిక్షపతి, పంచకోటి సత్యనారాయణ, బండ్లోజు లింగమూర్తి, రాంపల్లి రాజ్ కుమార్, నాంపల్లి మహేందర్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి

వరంగల్ బహిరంగ సభ కరపత్రం పోస్టర్ ఆవిష్కరణ

**మంథని, ప్రభాతవార్త:**

ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో ఈ నెల 24 న అంబేద్కర్ భవన్, వరంగల్ లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో మంథని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రం పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ ముడిమడుగుల మల్లన్న హాజరై మాట్లాడుతూ మధ్య భారతదేశంలో ఆదివాసీల యొక్క హత్యాకాండను నిరసిస్తూ ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి, పోలీస్ క్యాంపులు ఎత్తివేయాలని తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు తగరం శంకర్ లాల్ మాట్లాడుతూ 1/70 యాక్ట్ అటవీ హక్కుల పరిరక్షణ చట్టం పెసా చట్టం గ్రామసభ తీర్మానాలు అమలుపరచాలని ఆదివాసులను చంపే



హక్కు ఎవరికీ లేదని రాజ్యాంగంలో ఆర్టికల్ 21 జీవించే హక్కును కాలరాయొద్దని అన్నారు. సిపిఎం మండలభాద్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ ఈ దేశ సంపదపై హక్కు కొంత మంది కార్పొరేట్లకు మాత్రమే లేదని ఈ దేశ సంపద ప్రజలందరిదని ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 24వ తేదీ అంబేద్కర్ భవన్, హనుమకొండలో వరంగల్ ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక నిర్వహించతలపెట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సభలో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, హనంకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, ఆదివాసీ హక్కుల కార్యకర్తలు సోనీ సోరీ, బేలబాటియా, రమణా లక్ష్మయ్య, గోడెం గణేష్ , పౌర హక్కుల సంఘాల నాయకులు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ నారాయణరావు, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొ డి నరసింహారెడ్డి, ప్రో కే వెంకట్ నారాయణ, కేవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు భూర అభినవ్ తెలంగాణలో ఉన్నటువంటి వామపక్ష పార్టీల నాయకులు జాన్ వెస్లీ, చలపతిరావు, కూనమునేని సాంబశివరావు, పోటు రంగారావు, మల్లేపల్లి ప్రభాకర్, కె విశ్వనాథ్ పాటు దేశంలో ఉన్నహక్కుల సంఘాల నాయకులు పాల్గొంటారు కావున మంథని పరిసర ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, మేధావులు, కార్మికులు, కర్షకులు, మహిళా దళిత సంఘాల అందరు కూడా పాల్గొని ఈ సభను విజయవంతం చేయాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో వేదిక జిల్లా కో కన్వీనర్ లు గుమ్మడి కొమురయ్య, రామిల్ల బాపు, ప్రజా సంఘాల నాయకులు పోరెడ్డి వెంకన్న, తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ నాయకులు గోగుల రాజిరెడ్డి, బీసీ నాయకులు ఆకుల రాజబాబు, దళిత నాయకులు కన్నూరి తిరుపతి, కన్నూరి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## నోటీసులు లేకుండా కూల్చివేతలు చట్ట వ్యతిరేక చర్య

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా వ్యాపారులకు సంబంధించిన భారీ షాపింగ్ భవనాలను కూల్చివేయడం చట్ట వ్యతిరేక చర్యలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. గోదావరిఖని పట్టణ చౌరస్తాలో అక్రమ నిర్మాణాల పేరిట గత రెండు రోజుల నుంచి వ్యాపార సంస్థలకు సంబంధించిన బిల్డింగ్‌లను రామగుండం కార్పొరేషన్ అధికారులు కూల్చివేస్తుండగా, కూల్చివేతలు జరుగుతున్న ఈ ప్రాంతాన్ని బీఆర్ఎస్ నాయకులు పరిశీలించి, వ్యాపారులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అనాలోచిత నిర్ణయం వల్ల వేలాది మంది వ్యాపారులు ఉపాధి కోల్పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా భారీ యంత్రాలతో బిల్డింగ్ లను నేలమట్టం చేస్తూ వ్యాపారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని అన్నారు. ఎవరైనా అడ్డుపడితే పోలీసులతో భయపెట్టిస్తున్నారని పేర్కొన్నారు. కనీసం వ్యాపారులు తమ సామాగ్రిని తీసుకునే సమయం కూడా ఇవ్వకుండా ఎమ్మెల్యే ఇలాంటి ఆకృత్యాలకు పాల్పడుతున్నాడని చీదరించుకున్నారు. కూల్చివేతలు జరుగుతున్న సమయంలో అందులో ఉన్న సామాగ్రిని తరలించే క్రమంలో వారికి గాయ్కాలెతే, నష్టం జరిగితే ఎవరు బాధ్యులు అని ప్రశ్నించారు. భవిష్యత్తులో ప్రజలు ఇచ్చే తీర్పుతో ఎమ్మెల్యే ఇక్కడి నుంచి వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.

## ఈశ్వర కృప వృద్ధాశ్రమాన్ని సందర్శించిన

డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ


**గోదావరిఖని, ప్రభాతవార్త:**



ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వీర్లపల్లిలోని ఈశ్వర కృప వృద్ధుల ఆశ్రమాన్ని డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ స్వప్నరాణి, ఆమె భర్త హైకోర్టు అడ్వకేట్ పిఎన్. సునీల్ కుమార్ రెడ్డి సందర్శించారు. పిఎన్ సునీల్ కుమార్ రెడ్డి, ఉజ్వల్ కార్తికేయ జన్మదినం సందర్భంగా వారి తాత సత్యనారాయణ నానమ్మ సరస్వతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వహకులు పిటి. స్వామి, డైరెక్టర్లు గంట సత్తయ్య, గీతా దేవి, ఎల్. మాధవరెడ్డి, బట్టల వెంకటయ్య, ఎ. రామచంద్ర రావు, డైరెక్టర్, ఆశ్రమ సలహాదారు ఎ. సీతారామ రెడ్డి, సామాజిక కార్యకర్త చల్లా రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రూ.15లక్షల మ్యాచింగ్ గ్రాంట్ చెక్కు అందజేత

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 2 ఓసిపి 3లో విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో ఈపి గ్రీసర్, హెల్పర్ సామల రాంమూర్తి మరణించగా, ఆయన కుటుంబానికి రూ. 15,36,639 మ్యాచింగ్ గ్రాంట్ చెక్కు మంజూరు అయ్యింది. గని మేనేజర్ భారత్ కుమార్ ఆ చెక్కును మృతుని భార్య సామల లావణ్యకు గురువారం అందజేశారు. బాధిత కుటుంబానికి సంతాపం తెలియజేస్తూ, ఈ దుఃఖ సమయంలో దేవుడు బాధిత కుటుంబానికి ధైర్యం ప్రసాదించాలని కోరారు. అదేవిధంగా ఈ డబ్బులను పిల్లల చదువులకు వినియోగించాలని మిగతావి జాగ్రత్త చేసుకోవాలని, ముఖ్యంగా ఎవరికి కూడా అప్పు ఇవ్వవొద్దని, వడ్డీ తక్కువైనా బ్యాంకులో ఎఫ్‌డి రూపంలో భద్రపర్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ శ్యాంసన్, సంక్షేమ అధికారులు సాయికృష్ణ, అజీజ్ తదితరులున్నారు.

## విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు వేగవంతంగా పనులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



గోదావరిఖని మెయిన్ చౌరస్తా వద్ద పోచమ్మ మైదానం ప్రాంతంలో బిల్డింగ్‌ల కూల్చివేత వలన కొన్ని సింగరేణి క్వార్టర్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని ఆర్జీ 1 యాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొంది. విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపింది. సింగరేణి క్వార్టర్ల ఉద్యోగులు, వారి కుటుంబాలు సహకరించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.

## కృష్ణవేణిలో ప్రపంచ వయో వృద్ధాప్య దినోత్సవం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి స్కూల్‌లో ప్రపంచ వయో వృద్ధాప్య దినోత్సవం (వరల్డ్ సీనియర్ సిటిజన్స్ డే)ను గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డైరెక్టర్ మంజూల శ్రీనివాస్‌రెడ్డి హాజరై మాట్లాడారు. సీనియర్ సిటిజన్లు సమాజానికి మూల స్తంభాలని, వారి జీవిత అనుభవాలు, త్యాగాలు, మనందరం వారి పట్ల కృతజ్ఞతాభావం కలిగి వారిని మనం మార్గదర్శకంగా తీసుకోవాలని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులను ఉద్దేశిస్తూ విద్యార్థులు తల్లిదండ్రులను ఇలా గౌరవిస్తారో అలాగే పెద్దలను గౌరవించడం నేటి సమాజంలో ఎంతో అవసరమని అన్నారు. తదనంతరం విద్యార్థులు పాటలు, ప్రసంగాలు ప్రదర్శించి, గౌరవాన్ని తెలియజేశారు. కొంతమంది విద్యార్థులు సీనియర్ సిటిజన్లతో ఇంటర్వ్యూ చేసి వారి జీవిత అనుభవాలను పంచుకున్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు పెద్దలను గౌరవించడం ఒక సంస్కృతి, ప్రతి కుటుంబం మరియు సమాజం బలపడడానికి ఇది ముఖ్యమని తెలియజేశారు. అనంతరం సీనియర్ సిటిజన్లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

## హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

బీసీ హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దకల్వలోని ప్రభుత్వ బీసి బాలికల వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతీ గృహంలోని విద్యార్థులు, స్టాఫ్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్‌లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వసతి గృహం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కామన్ డైట్ మెన్యూ పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు అందించే ఆహార పదార్థాల నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ పోల్స్‌కు కట్టిన కేబుల్, ఇంటర్నెట్ వైర్లను తొలగించాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

రామగుండం కార్పొరేషన్ పరిధిలో కరెంట్ స్తంభాలకు అస్తవ్యస్తంగా కట్టిన కేబుల్ వైర్లు, ఇంటర్నెట్ వైర్లను తొలగించాలని ఎన్‌పిడిసిఎల్ ఏడిఈ కె. వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం గోదావరిఖనిలోని పలు ఏరియాల్లో ఆయన ఆకస్మికంగా సందర్శించి, కరెంటు స్తంభాలను పరిశీలించారు. ఇటీవల కాలంలో ప్రమాదాలు జరిగి పలువురు మృతి చెందిన సంఘటనల నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు కేబుల్ ఇంటర్నెట్ సంస్థల నిర్వాహకులు వైర్లను వెంటనే తొలగించాలని సూచించారు. లేని పక్షంలో తామే ఆ వైర్లను కట్ చేస్తామని హెచ్చరించారు. అలాగే కరెంట్ స్తంభాలకు కట్టిన బాక్స్‌ల వల్ల సిబ్బందికి ఇబ్బంది కలుగుతున్నాయని, వాటిని వెంటనే తొలగించాలని సూచించారు.

# విశ్వ కర్మీయుల అభ్యున్నతికి పాటుపడాలి

### విశ్వకర్మ పరిషత్ జిల్లా అధ్యక్షులు రాజేశ్వర్

**మల్యాల, ప్రభాతవార్త** విశ్వ కర్మియుల అభ్యున్నతికి పాటుపడాలని జగిత్యాల జిల్లా అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ అధ్యక్షులు చింతల రాజేశ్వర్ కోరారు, గురువారం మల్యాల మండల కేంద్రంలో సంఘ భవనంలో జరిగిన కార్యక్రమంలో జగిత్యాల జిల్లా విశ్వకర్మీయుల సంఘం సహాయ కార్యదర్శిగా నియమితులైన మల్యాల మండల కేంద్రానికి చెందిన కొత్తపల్లి బ్రహ్మాచారి, మల్యాల మండలం విశ్వ కర్మీయుల సంఘం అధ్యక్షులుగా నియమితులైన బాసోజీ గోవర్ధన్ లకు రాష్ట్ర, జిల్లా శాఖల నుండి జారీచేసిన నియామక పత్రాలను ఆయన అందజేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, విశ్వ కర్మియుల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారు కృషి చేయాలన్నారు, విశ్వకర్మల ఆధారిత రంగాలు, హక్కులతోపాటు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు విశ్వకర్మయునికి చేరే విధంగా కృషి చేయాలన్నారు, అంతేకాకుండా, విశ్వ



కార్మికులను బలోపేతం చేసే దిశగా త్వరలోనే మండల స్థాయి కమిటీలను పూర్తి చేసి గ్రామస్థాయిలో పటిష్టం చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు, కాగా నూతనంగా నియమితులైన కొత్తపెల్లి బ్రహ్మాచారి, బాసోజీ గోవర్ధన్ లను మల్యాల పట్టణ విశ్వకర్మ నాయకులు, సభ్యులు ఘనంగా సన్మానించారు, కార్యక్రమంలో బిజెపి నాయకులు బొట్ల ప్రసాద్, కరబూజ చక్రం, సంఘం మాజీ అధ్యక్షులు బాసోజి వెంకట చారి, కోశాధికారి ఉంగరాల సుమన్ తోపాటు సంఘం నాయకులు పాల్గొన్నారు

# గణేష్ మండపాలకి ఆన్లైన్ తప్పనిసరి

### గంగాధర ఎస్ ఐ. బి వంశీ కృష్ణ



గంగాధర,ప్రభాత వార్త: గంగాధర మండలంలోని గ్రామలలోగణేష్ మండపాలను ఏర్పాటు చేసే గణేష్ ఉత్స వ నిర్వాహకులకు భద్రత , బందోబస్తు కోసం గణేష్ ఆన్లైన్లో నమోదు తప్పనిసరి అని గంగాధర ఎస్ ఐ వంశీ క్రిష్ణ తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవా లన్నారు. పోలీస్ శాఖ రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబందించిన ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ , మండపాలకు సంబంధించిన సమాచారం కోసం మాత్రమే రూపొందించినది అన్నారు. ఈ సమాచారం ద్వారా భద్రత , బందోబస్త్ ఏర్పాటు చేయడానికి పోలీస్ వారికి సులువుగా ఉంటుందని తెలిపారు. గణేష్ ఉత్స వ నిర్వహకులు గణేష్ విగ్రహాలను వారి ప్రాంతాలలో ఏర్పాటు చేసే ముందు , ముందస్తు సమాచారం పోలీస్ స్టేషన్ లో ఇవ్వాలని అందుకోసం ఏదైనా కంప్యూటరు లేదా మొబైలు నందు అప్లై చేసుకోవాలన్నారు. అందుకోరకు http://policeportal.tspolice.gov.in/index.htm అనే సైటు నందు వివరాలు పొందుపరిచి అప్లికేషన్ ను పోలీస్ స్టేషన్లో అందజేయాలని సూచించారు.సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి అసత్య ప్రచారాలను నమ్మకూడదని , ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉన్న ,నేరుగా పోలీస్ స్టేషన్ కి వచ్చి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదా 100 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని గంగాధర ఎస్ ఐ బి.వంశీ క్రిష్ణ తెలిపారు.

# విశ్వ కర్మియుల పరిషత్ జిల్లా సహాయ కార్యదర్శి, అధ్యక్షులు నియామకం

మల్యాల, ప్రభాతవార్త





అఖిల భారతీయ విశ్వ కర్మీయుల జిల్లా సహాయ కార్యదర్శిగా మల్యాల మండల కేంద్రానికి చెందిన కొత్తపల్లి బ్రహ్మాచారి నియమితులయ్యారు, అంతేకాకుండా, మల్యాల మండలం విశ్వ కర్మికుల పరిషత్ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన బాసోజీ గోవర్ధన్ నియమితులయ్యారు, ఈ మేరకు రాష్ట్ర శాఖ అధ్యక్షులు శివ పల్లి రాజేశం, జిల్లా అధ్యక్షులు చింతల రాజేశ్వర్ లు నియామక పత్రను అందజేశారు, ఈ సందర్భంగా నూతనంగా నియమించబడిన బ్రహ్మాచారి, గోవర్ధన్ మాట్లాడుతూ, విశ్వకర్మీయుల సంక్షేమ అభివృద్ధి కోసం అహర్నిశలుగా పాటుపడతామని, త్వరలోనే జిల్లా వ్యాప్తంగా, గ్రామస్థాయిలో కూడా విశ్వకర్మయుల బలోపేతానికి సమావేశాలతో పాటు సభ్యత్వాలను స్వీకరించి నూతన కమిటీలను ఏర్పాటు చేసి, విశ్వకర్ముల అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారుకాగా, తమ నియమాకానికి సహకరించిన రాష్ట్ర జిల్లా అధ్యక్షులకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు

# రైతులకు యూరియా కొరత లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి ప్రభాతవార్త,** రైతులకు యూరియా కొరత లేకుండా తగు జాగ్రత్తలు తక్షణమే చేపట్టాలని జిల్లా పమేలా సత్పతి ని చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం కోరారు అన్నదాతలు అహర్నిశలు శ్రమిస్తున్నారని



వారు ఇబ్బందులు పడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు ఈ మేరకు కలెక్టర్ తో సమావేశమై పలు అంశాలపై చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చర్చించారు రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికావద్దని సూచించారు యూరియా కొరత లేకుండా ఎన్ని ఎకరాలలో పంట సాగు అయిందో సరిపడా యూరియాను రైతులకు అందించేలా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు అన్నదాతలకు అండగా ఉంటానని రాష్ట్ర ప్రభుత్వం రైతన్నల కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు కేంద్ర ప్రభుత్వం రైతులను నిరక్ష్యంల్ల చేస్తుందని ఆరోపించారు రైతులు ఎలాంటి ఇబ్బందులు ఉన్న నేరుగా సంప్రదించాలని కోరారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు

# పనిచేయని బోర్వెల్ పట్టించుకోని అధికారులు!!

### భక్తులకు ఇబ్బందులు

జూలపల్లి,ప్రభాతవార్త:పెద్దాపూర్ శ్రీ యోగానంద లక్ష్మీ ృనరసింహస్వామి ఆలయం వద్ద బోరు పనిచేయడం లేదు.గత మూడు నాలుగు నెలల నుండి పనిచేయటం లేదని భక్తులు దేవాదాయ శాఖ అధికారులకు తెలిపిన స్పందించడం లేదని గ్రామస్తులు తెలిపారు. శ్రావణమాసం రోజుకు వందలాది భక్తులు రావడంతో భక్తులకు మంచినీటి సౌకర్యం లేకపోవడం చాలా ఇబ్బందులకు గురవుతున్నారని స్థానిక నాయకులు సంకేండ్ల లక్ష్మీ ృనరసయ్య తెలిపారు.ఇకనైనా అధికారులు స్పందించి బోర్వెల్ రిపేరు చేయగలరని కోరుతున్నారు.



# చొప్పదండి వార్త

# కురుమ యువజన సంఘం అధ్యక్షునిగా జిట్ట కుమార్

చొప్పదండి ప్రభాతవార్త,



కురుమ యువజన సంఘం అధ్యక్షులుగా చొప్పదండి పట్టణానికి చెందిన జిట్ట కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ మేరకు సంఘ సభ్యులు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుఉపాధ్యక్షుడిగా గుంటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి నిట్టు మునేష్, క్యాషియర్ పెద్ది సంపత్, కార్యదర్శి రాజన్న రాజు సంయుక్త కార్యదర్శి బండారి రాజు, కార్యవర్గ సభ్యులు యముండ్ల జగన్ జిట్ట శ్రీనివాస్ ఎన్ని కోవడం జరిగింది అధ్యక్షుడు జిట్టా కుమార్ మాట్లాడుతూ "సంఘ అభివృద్ధి, యువత ఐక్యత, సేవా కార్యక్రమాల విస్తరణ కోసం కృషి చేస్తాను. సమాజానికి ఉపయోగపడే పథకాలు చేపడతాను. అందరి సహకారం, ఆశీస్సు లు ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ కుల పెద్దలు, నాయకులు, యువజన సభ్యులు పాల్గొన్నారు

# మండల స్థాయి ఎస్ జి ఎఫ్ తేదీలు ఖరారు

చొప్పదండి ప్రభాతవార్త,



మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడ అంశాలలో నిర్వహించే కోకో, కబడ్డీ, వాలీబాల్ అథ్లెటిక్స్ ఎంపిక పోటీల తేదీలు ఖరారు చేసినట్టు సెక్రటరీ కొమురోజు కృష్ణ, అధ్యక్షులు ఎంఈఓ పి.మోహన్ ఆధ్వర్యంలో తేదీలను ఖరారు చేశారు. బాలురు విభాగంలో అండర్14, అండర్17 కో కో ,కబడ్డీ ,వాలీబాల్ సెప్టెంబర్ 2 నా బాలికలు కోకో, కబడ్డీ ,వాలీబాల్ సెప్టెంబర్ 3 నా అథ్లెటిక్స్ సెప్టెంబర్6 నా చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో మండల యస్ జి ఎఫ్ అధ్యక్షులు పి.మోహన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు బి రాజగోపాల చారి, మర్రి చంద్రశేఖర్, రాచకట్ల రాజకుమార్, బాలసాని రాజ్ కుమార్, ఈ స్నేహలత, స్వప్న, సుమన్ సఫియా లు పాల్గొన్నారు

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేధం.

### ఎస్సై దీకొండ రమేష్.

**ఓదెల, ప్రభాతవార్త:** పై అధికారుల ఉత్తర్వుల మేరకు ఓదెల మండలంలోని గ్రామాలలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేధం అని పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు.ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయం అలాగే గుంపుల గ్రామంలో శ్రీరామభద్ర దేవాలయం, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు అలాగే ప్రభుత్వం కార్యాలయాలు, ఓదెల మోడల్ స్కూలు, గవర్నమెంట్ జూనియర్ కళాశాల, ఓదెల డబల్ బెడ్ రూమ్ కాంప్లెక్స్, వివిధ గ్రామాల లో బహిరంగ ప్రదేశాలలో బహిరంగంగా మద్యం సేవించ రాదు, సేవించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకో బడ తాయని హెచ్చరించారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారు ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామనిశాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని కోరారు.

# వర్షాలకు నష్ట పోయిన రైతంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

తుంగతుర్తి. ఆగస్టు 21. (ప్రభాతవార్త) గత 15రోజులుగా కురిసిన వర్షాలకు వాగులు. వంక లు ఉప్పొంగి చెరువులు అలుగులు పోయడంతో రైతుల పంటలు మునిగి నీరు నిల్వ ఉండడంతో నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పలు గ్రామాల్లో రహదారులు వర్షాలకు దెబ్బతిని రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధం పట్టించుకొనే నాధుడు లేక సీజనల్ వ్యాధులు ప్రభాలుతున్నాయని అన్నారు .దోమల నివారణ కు ఫాగింగ్ చేయించాలని బజార్లల్లో మరోసారి బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే సామేల్ వెంటనే అన్ని డిపార్ట్ మెంట్ల అధికారులతో రివ్యూ చేసి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ



సమావేశం లో బి ఆర్ ఎస్ నాయకులు గోపగాని రమేష్,అఖిల్,గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రహరీ లేక పరేషాన్

పెన్ పహాడ్, ఆగష్టు 20( ప్రభాతవార్త)

పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం కోట్ల రూపాయలు తో మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నిర్మించిన ప్రహరి నిర్మించకపోవడంతో ఆవరణంలో పశువులు, పందులు సంచరిస్తున్నాయి. దీంతో విద్యార్థినిలు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రహరీ లేక వాతావరణ అపరిశుభ్రంగా మారుతుంది. దీనికి తోడు ఆవరణంలో వర్షపు నీరు పడి పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని వాపోయారు. పాఠశాల ఆవరణము హరితహారంలో నాటిన మొక్కలకు రక్షణ లేకుండా పోతుంది. దీనికి తోడు విద్యార్థినిలు ఆటలాడుదామంటే ప్రహరీ లేక బయటి వ్యక్తులు వస్తారేమో అని బయటకు



వెళ్లాలంటేనే సంకోచిస్తున్నారు. విద్యార్థులు స్వేచ్ఛ వాయువులు పిలుస్తూ స్వేచ్ఛగా ఆటలు ఆడాలంటే ప్రహరీ నిర్మించాలని విద్యార్థినిలు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

## సమాజంలో వృద్ధులను గౌరవించడం మనందరి బాధ్యత

తుంగతుర్తి. ఆగస్టు 21. (ప్రభాతవార్తసమాజంలో

వృద్ధులను గౌరవించడం మనందరి బాధ్యత అని తుంగతుర్తి లైన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు తల్లాడ కేదారి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనములో జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధులను సన్మానించి మాట్లాడుతూ సమాజంలోని వృద్ధులు మన తల్లిదండ్రులతో సమానమని వారిని గౌరవించడం, అవకాశం ఉన్నపో సేవలు చేసుకోవడం మనందరి బాధ్యత అన్నారు. అనంతరం రిటైర్డ్ ఉద్యోగులు ఒరుగంటి సరోజినమ్మ అంతయ్య,తల్లాడ నారాయణ ,బండారి రాములు





లను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి లైన్స్ క్లబ్ కోశాధికారి గుండగని రాము కోఆర్డినేటర్లు ఒరుగంటి శ్రీనివాస్, ఒరిగంటి సుభాష్ ఎనగందుల సంజీవ, ఎనగందుల గిరి, వేణు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల మన్ననలను పొందాలి

సూర్యాపేట టౌన్, ఆగస్ట్ 21, (ప్రభాతవార్త



:వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని ఏపీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన జె ఎస్ బ్రదర్స్ మెన్స్ అండ్ కిడ్స్ వేర్ బట్టల షాపును ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ వ్యాపారంలో ప్రజల మన్ననలను పొందినప్పుడే అభివృద్ధి సాధ్యమని అన్నారు.వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షి ంచారు.సూర్యాపేట పట్టణం జిల్లా కేంద్రంగా మారిన తర్వాత పెద్ద నగరాలకే పరిమితమైన కంపెనీలు, షాపింగ్ మాల్స్, నేడు నగరంలో ఏర్పాటు చేశారు అని అన్నారు. యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వశక్తితో ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, సూర్యాపేట జిల్లా యూత్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, చింత రమేష్, రావుల రాంబాబు, 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కస్వరాజ్ రమేష్, నిర్వాహకులు జాటోత్ సురేష్ జాటోతు జితేందర్, సురేష్ తదితపిరులు పాల్గొన్నారు.

# గండూరి షాపింగ్ మాల్ ను ప్రారంభించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

సూర్యాపేట టౌన్, ఆగస్టు 21, (ప్రభాతవార్త

:నాణ్యమైన వస్త్రాలు విక్రయించి వినియోగదారుల మన్ననలు పొందుతూ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని మాజీ మంత్రి, సూర్యాపేశాససభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజి రోడ్లో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ నూతనంగా ఏర్పాటు చేసిన గండూరి షాపింగ్ మాల్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మహిళలు, పురుషులు మెచ్చేలా సరికొత్త మోడల్స్ ను పరిచయం చేస్తూ 30సంవత్సరాల విశేష అనుభవంతో గండూరి షాపింగ్ మాల్ ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. అందరికి అందుబాటు ధరల్లో నాణ్యమైన వస్త్రాలను విక్రయిస్తూ వినియోగదారుల మన్ననలు పొందాలని ఆకాంక్షి ంచారు. గండూరి షాపింగ్ మాల్ సేవలను సూర్యాపేట జిల్లా పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గండూరి షాపింగ్ మాల్ నిర్వాహకులు బీఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్, మాజీ కౌన్సిలర్ గండూరి పావనిలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, సవరాల సత్యనారాయణ, గండూరి శంకర్ తో పాటు మాజీ ప్రజాప్రతినిదులు, నాయకులు, వస్త్ర వ్యాపారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం అందచేత

మాడుగులపల్లి, ఆగస్టు 21(ప్రభాతవార్త

వికలాంగుల హక్కుల పోరాట సమితి, నల్లగొండ జిల్లా కార్యదర్శి వీరబోయిన సైదులు యాదవ్,గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో,బాధపడుతూ గురువారం మృతిచెందగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ మృత దేహానికి పూల మాలవేసి, సంతాపం ప్రకటించి, కుటుంబ సభ్యులకు పదివేల నగదునుఆర్థికసాయం అందచేశారు. అయనవెంట బీజేపీ మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి, తదితరులున్నారు.

## తహసిల్దార్ కు ఘనంగా సన్మానం

తిరుమలగిరి ఆగస్టు 21 (ప్రభాతవార్త.



తిరుమలగిరి మండల తహసిల్దార్ హరిప్రసాద్ కు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. తాసిల్దార్ అవార్డు రావడంతో బుధవారం కార్యాలయంలో సిబ్బంది శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ జాన్ మమ్మద్, సర్వేయర్ జోసెఫ్, సుజిత్ రెడ్డి, జార్జ్ రెడ్డి, అనిత, మధు సుభద్ర చందు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల కృత్రిమ కొరతను సృష్టిస్తే చట్టపరమైన చర్య తీసుకుంటాం

తుంగతుర్తి. ఆగస్టు 21. (ప్రభాత వార్త



కృత్రిమ కొరత సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ దయానందం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సంకల్ప ,సాయి కృష్ణ ఫెర్టిలైజర్ పెస్టిసైడ్స్ దుకాణం తనిఖీ చేసి మాట్లాడుతూ ఎమ్మార్పీ ధరలకు కంటే ఎక్కువ ధరలకు విక్రయించకూడదని అన్నారు. షాపు ముందు ఎరువుల ధరల పట్టిక ఏర్పాటు చేయాలని అన్నారు. యూరియా కొరత సృష్టించకూడదని అన్నారు. అనంతరం ఆయా దుకాణాల్లోని రిజిస్టర్లను పరిశీలించారు .ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బాలకృష్ణ ఎస్సై క్రాంతి కుమార్ ఆర్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## రాజకీయ ఎదుగుదలను తట్టుకోలేక రేఖ పై తప్పుడు ప్రచారం

నాగారం ఆగస్టు 21 (ప్రభాత వార్త

బీసీ సామాజిక వర్గానికి చెందిన బోయలపల్లి రేఖ రాజకీయ ఎదుగుదలను తట్టుకోలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జాజుల వీరయ్య అన్నారు.పేదప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో నిరంతరం కృషి చేస్తున్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలతో పాటు, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి-సంక్షేమ పథకాలను ప్రజల ముందుకు తీసుకెళ్తూ, పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తు ప్రతిపక్షాల అసత్య ఆరోపణలను ఎండగడుతూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకురాలు గురించి కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ అయ్యారు అనే తప్పుడు ప్రచారం చేయడం సిగ్గు చేటు అని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి టీపీసీసీ అధ్యక్షులు పై ఆమె అనుచిత వ్యాఖ్యలు చేశారని చెప్పడం పూర్తిగా అసత్యం కుట్రపూరితం అన్నారు.ఇది కేవలం ఒక మహిళా నాయకురాలిని కించపరచి అట్టడుగు వర్గాల నుంచి ఎదిగిన నాయకత్వాన్ని అడ్డుకోవాలనే దురుద్దేశపూరిత ప్రయత్నం మాత్రమే.తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు మీద ఇలాంటి బురదచల్లే ప్రయత్నాలు మళ్లీ పునరావృతమైతే తీవ్ర పరిణామాలు తప్పవు అని హెచ్చరించారు.

# గణేష్ నవరాత్రుత్సవాలు శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలి

–ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్

–ముత్తారం పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం

**ముత్తారం, ప్రభాతవార్త:**

ముత్తారం మండలంలో గణేష్ నవరాత్రుత్స వాలు శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని ఎస్ఐ గోపతి నరేష్ సూచించా రు. ముత్తారం పోలీస్‌స్టేషన్‌లో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మతపెద్దలు గణేష్ మండపాల నిర్వాహకులతో గురువారం పీస్‌కమిటీ సమావే శాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల నిబంధనల ను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నిమజ్జ



నం రోజు పోలీసులకు సహకరించాలన్నారు. పరిమితికి మించి డీజే సౌండ్లను పెట్టుకోవద్దని, ఎలాంటి గొడవలకు తావులేకుండా శోభయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగ కుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని కోరారు. మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల ని, శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు. కేబుల్ వైర్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పా రు. సూచించిన ప్రదేశాల్లో నిమజ్జనం చేయాలని తెలిపారు. గణేశ్ మండపాల ఏర్పాటు, నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గణేష్ మండపాల వద్ద మద్యం తాగడం, పేకాట ఆడటం, అసభ్యకర నృత్యాలు చేయడం, అన్యమతస్తులను కించపరిచే ప్రసంగాలు చేయడం, పాటలు పాడడటం నిషేధమన్నారు.

# మంథని లో పక్కదారి పడుతున్న యూరియా

వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యమే కారణం అంటున్న రైతులు

**మంథని , ప్రభాతవార్త:**

మంథని మండలంలో యూరియా పక్క దారి పడడంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. మంథనిలో యూరియా కొరత ఉండడంతో గత నాలుగు రోజుల క్రితం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. యూరియా కొరత అధికారుల నిర్లక్ష్యం వల్లే అని రైతులు మొరపెట్టుకున్న అధి కారులు మాత్రం యూరియా అందుబాటులో ఉందని రైతులు కావాలని మా పై బురదలు తున్నారని అధికారులు వాళ్ల తప్పిదలను కప్పు చ్చుకునే విధంగా సమాధానాలు చెప్పుకున్నారు. కానీ మొన్న రైతులు చెప్పిందే నేడు నిజమైన రీతిలో మంథని నుండి పక్క జిల్లాలకు దొంగ చాటున తరలి వెళ్తున్న యూరియాను పట్టుకున్న రీతి తేటతెల్లమైంది. దీనికి అధికారులు ఏమి సమాధానం చెప్తారో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. వారి తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఎన్నో సమాధానాలు చెప్తారని రైతులు ముందే వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొదటి నుండి జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్టులు పెడితే దొడ్డి దారిన యూరియా తరలి వెళ్ళేది కాదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియాను పక్కదారి పట్టించే వారికి వ్యవసాయ అధికారులు అండదండలు ఉన్నాయని రైతులు బహిరంగం గానే చెప్పుతున్న పరిస్థితి నెలకొంది. అవసరాలు



తీరాక అడ్డాలు వేసి ఏం లాభమని అప్పుడు లేని నిగా ఇప్పుడు ఎందుకు పెడుతున్నారని రైతులు ప్రశ్నిస్తున్నారు. అవసరం ఉన్నప్పుడు లేని చెక్ పోస్ట్ తనిఖీలు అవసరం తీరాక ఎందుకు పెడుతు న్నారు అధికారులు చెప్పాలని రైతులు కోరుతు న్నారు. అధికారులు షాపులపై నిఘా పెట్టక పోవడం వల్లే దొంగ దారిన, దొడ్డి దారిన యూరి యా తరలిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు సరిపడా యూరియా నిల్వ ఉన్నాయని అధికారులు నోటికి మాత్రమే చెప్తారని షాపు యజమానులు మాత్రం వాటి దొడ్డి దారిన బ్లాక్ అక్రమంగా పక్క జిల్లాలకు తరలించిన వైనం నేడు బయటపడిందని రైతులు మండిపడుతున్నారు. తప్పు వ్యవసాయ అధికారు లు కాదా అని వారు ప్రశ్నిస్తున్నారు. రైతులు అబద్ధపు ఆరోపణలు చేస్తున్నారని అధికారులు కొట్టి పారేసిన వ్యవసాయ అధికారులు ఈరోజు ఏమి సమాధానం చెప్తారని వారు ప్రశ్నిస్తున్నారు. రైతుల బాధలు అర్థం చేసుకొని ఉంటే ఈరోజు మా రైతులకు యూరియా కొరత ఉండేది కాదని దొంగ చాటున యూరియా దందా కొనసాగేది కాదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అధికారులు నిర్లక్ష్యమే యూరియా దందాకు కారణమని మొదటి నుండి నిఘా లేకపోవడమే ఇందుకు కారణమని రైతులు పేర్కొంటున్నారు. అధికారుల లెక్కల్లో నిలువలు ఉన్నట్టు లెక్కలు ఉంటే, తాము షాపులు తిరుగుతూ తనిఖీలు చేస్తున్నామని చెప్పుతుంటే దొంగ దారిన, దొడ్డి దారిన ట్రాక్టర్లలో, ట్రాలీలలో పోతున్న యూరియా ఎక్కిడిదని వ్యవసాయ అధికారులు సమాధానం చెప్పాలని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఫెర్టిలైజర్ షాప్ యజమానులకు వ్యవసాయ శాఖ అధికారుల అండదండలు ఉండడంతోనే యూరి యా పక్కదారి పడుతుందని రైతులు చెప్పున్నారు లేదంటే అధికారుల లెక్కల్లో నిలువలు మండల షాపుల్లో బొక్కలు ఎలా ఉంటాయని వారు ప్రశ్నిస్తున్నారు. మంథని ఏడిఏ ప్రతి షాపు తిరుగుతూ తనిఖీలు చేస్తున్నామని ఎక్కడినుండి యూరియా తరలి వెళ్తుందో సమాధానం చెప్పాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు నిలదీస్తున్నారు. యూరియా తరలింపును అడ్డు కునేందుకు ఇతర జిల్లాల సరిహద్దుల్లో చెక్పోస్టులు పెడితే రెండు రోజుల్లోనే సుమారు 6 వాహనాలు దొరకడం వందల బస్తాలు కావడం దేనికి నిదర్శనం అని పలువురు అంటున్నారు ఇప్పటికై నా అధికారులు షాపు యజమానులకు వత్తాసు పలకకుండా రైతుల పక్షాన నిలబడి పూర్తిస్థాయి లో రైతులకు సహాయ సహకారాలు అందించాలని ఇలాంటి ఇబ్బందులు లేకుండా యూరియాను అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఎం పోరాడుతుంది

**మంథని రూరల్ , ప్రభాతవార్త:**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నిరంతరం పోరాటం చేస్తుందని జిల్లా కార్యదర్శి వై యాకయ్య అన్నారు. గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంథని మండలంలోని సూరయ్య పల్లి, కాకర్లపల్లి గ్రామాలలో సిపిఎం బృందం పర్యటించి ప్రజా సమస్యలను అధ్యయనం చేశారు. రెడ్డి చెరువు ప్రభుత్వ భూములను పరిశీలించి అక్కడనుండి కాకర్లపల్లి దళితులతో గ్రామం వరకు పాదయాత్ర నిర్వహించి గ్రామంలో సభ నిర్వహించారు. ప్రజలు సమస్యలతో కూడిన వినతి పత్రాలను బృందానికి అంద చేశారు. అనంతరం మంథని కేంద్రంలో ప్రజాసంఘాల కార్యాలయాన్ని కామ్రేడ్ నాగయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జి నాగయ్య మాట్లాడుతూ రెడ్డి చెరువు ప్రభుత్వ భూములను భూమిలేని కాకర్లపల్లి నిరుపేద దళితులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే సూరయ్య పల్లి గ్రామంలో 40 మంది ముదిరాజ్ కుటుంబాలు ఉంటున్నాయని వీరి ప్రధాన వృత్తి చేపల పట్టడం కానీ వీరికి సొసైటీ చెరువు లేకపోవడం విచారకరమని అన్నారు ప్రధాన వృత్తి లేకపోతే వీరి కుటుంబాలను ఎలా పోషించుకుం



టారని ప్రశ్నించారు. గత్యంతరం లేక వలస కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ అధికారులు స్పందించి వీరు చేపలు పట్టుకోవడానికి చెరువును చూపించాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన భూములకు ఇప్పటివరకు పట్టాలు ఇవ్వలేదని వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి ముదిరాజ్ లు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఇంకా చాలా సమస్యలను ప్రజలు సిపిఎం బృందానికి మొర పెట్టుకున్నారని కొత్త పింఛన్లు ఇవ్వాలని పింఛన్లను పెంచాలని ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని గ్యాస్ బిల్లులు అందించాలని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సహాయం విడుదల చేయాలని ఇంకా గ్రామాలలో డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని వీటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను డిమాండ్ చేశారు లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజల సమస్యలను పరిష్కరించే వరకు పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై యాకయ్య, కార్యదర్శి వర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, సిపిఎం నాయకులు ఆర్ల సందీప్, గొర్రెంకల సురేష్, మంథని లింగయ్య, బాబు రవి, నక్క శేఖర్, వివేక్, రాజయ్య, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## రోడ్లపై వదిలేసిన ఆవులను గోషాలకు తరలిస్తాం

**మంథని, ప్రభాతవార్త:**

మంథని పురపాలక సంఘం పరిధిలోని పశువుల యజమానులు తమ పశువులను రోడ్ల పై వదిలి పెట్టడం వలన అనేక రకాల ప్రమాదాలు జరుగుచున్నాయని పశువులను రోడ్లపై వదిలేసే వారు పైన చర్యలు తీసుకోవడంతో పాటు రోడ్లపై ఉన్న పశువులను గోశాలకు తరలిస్తామని మున్సిపల్ కమిషనర్ వెంకన్న తెలిపారు. కావున మంథని పురపాలక సంఘం పరిధిలోని పశువుల యజమానులు రోడ్ల పై పశువులను వదిలేయకుండా తమ తమ ఇంటి ఆవరణలో కట్టివేసుకోవాలని ఆయన కోరారు. లేని యెడలపశువులను గోశాలకు తరలించి జరిమాన విధించబడు తుందని ఆయన తెలిపారు.

## ముత్తారం ప్రాథమిక సహకార సంఘం లో అందుబాటులో యూరియా

రైతులకు అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు

డైరెక్టర్ మద్దెల వెంకట లక్ష్మీరాజయ్య

**ముత్తారం, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని రైతులకు ముత్తారం ప్రాథమిక సహకార సంఘంలో యూరియా అందుబాటులో ఉందని డైరెక్టర్ మద్దెల వెంకట లక్ష్మీరాజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. యూరియా కావాల్సిన రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ జిరాక్స్ పత్రాలను తమ వెంట తీసుకురావాలని సూచించారు. యూరియా కొరత లేకుండా వ్యవసాయ అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. యూరియా నిల్వలపై కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో మండలంలో రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, ఎవరూ ఆధైర్య పడవద్దని పేర్కొన్నారు. యూరియా అవసరమున్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రెండు జెసిబిలు సీజ్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి మండలం తురకల మద్దికుంట గ్రామంలోని ఏన బోర్లగుట్ట నుంచి అక్రమంగా మొరం తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో మైనింగ్ అధికారులు దాడులు నిర్వహించారు. అధికారులు అక్కడికి చేరుకోగానే మొరం తరలించే వ్యక్తులు జెసిబిలను వదిలేసి అక్కడి నుంచి పరారయ్యారు. అనంతరం ఆ జెసిబిలు ఎవరివని అధికారులు ఆరా తీశారు. దీంతో అక్కడికి చేరుకున్న జెసిబి ఓనర్లు అందులో డీజిల్ లేదంటూ రెండు గంటల పాటు బుకాయించారు. చివరకు రెండు జెసిబిలను అధికారులు సీజ్ చేసి పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ అధికారి ఆర్ఐ వెంకటగిరి పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**జూలపల్లి, ప్రభాతవార్త:**

జూలపల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో స్వీపర్ గా పని చేసే అలువాల నర్సయ్య నిన్న మరణించిన సందర్భంగా దేవస్థాన కమిటీ తరుపున 5000/ రూపాయలు, ఆలయ నిర్మాణ దాత నల్ల మనోహర్ రెడ్డి 5000/ రూపాయలు మొత్తం 10,000/ రూపాయలు దేవస్థాన కమిటీ సభ్యులు మృతుని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.

## అభ్యసనా సామర్థ్యాల సాధనకు బోధన ఉపకరణాలు ఉపయుక్తం

*బుగ్గారం ప్రభాతవార్త 21*

విద్యార్థులలో కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించడానికి బోధన ఉపకరణాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని తహసిల్దార్ తిరుపతి ఎంపీడీవో అఫ్జల్ మియా, ఎంఈఓ వెంకటేశ్వర్లు అభిప్రాయపడ్డారు. గురువారం బుగ్గారం ప్రాథమిక పాఠశాలలో మండల స్థాయి బోధనాభ్యసన సామాగ్రి(టిఎల్ఎం) మేళ ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తయారుచేసిన ప్రతి టిఎల్ఎం ను పరిశీలించి తరగతి గదిలో వాటిని ఎలా ఉపయోగిస్తారు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల నుండి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బోధనోపకరణాలను ఆకట్టుకునేలా తయారు చేశారని అభినందించారు. అభ్యసన సామర్థ్యాల సాధనలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల యొక్క కృషి వెలకట్ట లేనిదని పేర్కొన్నారు. తెలుగు, ఇంగ్లీష్, గణితం



మరియు పరిసరాల విజ్ఞానానికి సంబంధించిన బోధనా మెలకువలు పాటిస్తూ విద్యార్థులతో మమేకమవుతూ బోధించడానికి ఉపకరణాలు అత్యంత అనుకూలంగా ఉంటాయని అన్నారు. విద్యార్థులు కనీస అభ్యర్థన సామర్థ్యాలు సాధించేందుకు ప్రతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మధుకర్ రావు, రాజశేఖర్, ప్రవీణ్ కుమార్, సి ఆర్ పి పురుషోత్తం, ఎంఐఎస్ రాజేష్, సిసిఒ హరిత, ఐఈఆర్పి సమత, వివిధ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గుణాత్మకమైన విద్య అందించడంలో బోధనోప కరణాలు కీలకం

*ఎండపల్లి ప్రభాతవార్త.*

విద్యార్థులకు గుణాత్మకమైన విద్య అందించడంలో బోధనోప కరణాలు కీలకమని మండల విద్యాధికారి,జి,రామచంద్రం,అన్నారు మండలంలోని తొలిమెట్టు బోధనోపకరణాల ప్రదర్శన మేళా గురువారం నిర్వహించారు, ఈ మేళాలో తెలుగు ,ఇంగ్లీషు, గణితము ,పరిసరాల విజ్ఞానం బోధనా అంశాల పైన బోధనోపకరణాల సామాగ్రి తయారీ వాటి ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా మండల పరిధిలోని అన్ని పాఠశాలల విద్యార్థులు సులభంగా నేర్చుకునే విధంగా సొంతంగా విద్యార్థులు భాగస్వాములై కృత్యాలు చేస్తూ,తమకు అర్థమయ్యే విధంగా ఇతరులకు కూడా చెప్పే విధంగా ఉపయోగపడతాయని ఉపాధ్యాయులు వివరించడం జరిగింది. పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జి,రామచంద్రం పాల్గొని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మకమైన విద్య అందించడంలో బోధనోపకరణాలు చాలా ఉపయోగపడతాయని అదేవిధంగా అర్థవంతంగా,ఉండడంతో పాటు తరగతి గతి అందంగా




ఉంటుందని, విద్యార్థులు అందరూ ఉత్సాహంగా బోధన అభ్యసన ప్రక్రియలు నేర్చుకుంటారని నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలో లభిస్తుందని వారు తెలియ జేశారు,ఈ కార్యక్రమంలో ఎండపల్లి పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాస్ పాతగూడూరు గెజిటెడ్ హెడ్మాస్టర్ శ్రీమతి రాధారాణి అలాగే ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. అనంతరం ఉత్తమమైన ప్రదర్శన అంశాల్ని తెలుగు, ఆంగ్లము, గణితము , పరిసరాల విజ్ఞానం కు సంబంధించిన పది బోధనోపకరణాలను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం,ప్రశంస పత్రాలు అందించడం జరిగింది.

## గణపతి పండగ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

*బుగ్గారం ప్రభాతవార్త 21*



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ప్రతి గ్రామంలోనూ గణపతి పండగ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలనిఎస్సై బి సతీష్ కోరారు ఎటువంటి అవాంచనియ సంఘటనలు జరగకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉంటుంది ఈనెల 27 బుధవారం వినాయక చవితి కార్యక్రమంలో జాగ్రత్త వహించాలి వినాయకుని నిలబెట్టే కునే మొదలు నిమజ్జనం చేసేంతవరకు మండపాలపై జాగ్రత్తగా మెలగాలని ఎటువంటి గొడవలకు తాగునీయకుండా మండలంలో కేసులు కాకుండా యువత జాగ్రత్తపడాలని మద్యపానం సేవించి గణపతి మండపాల వద్ద ఉండరాదని వాహనాలపై రాత్రులు అతివేగంగా తిరగడం సరికాదన్నారు పోలీసులకు సహకరించాలని ఎస్సై బిసతీష్ కోరారు

## రామలింగేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా మహాలింగార్చన

*ధర్మపురి,ప్రభాతవార్త.*




మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ధర్మపురి క్షేత్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహా లింగార్చన కార్యక్రమాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు.దేవాలయంలో అర్చకులు, వేద పండితులు స్వామివారికి రుద్ర నమకం, చమకం,మన్యు సూక్తం లక్ష్మీ సూక్తం, పురుష సూక్తంతో మహాలింగార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం హారతి మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాల్ని నిర్వహించగా, స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ఆలయాన్ని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న రుద్రావరం సింగల్ విండో చైర్మన్

*వేములవాడ, ప్రభాతవార్త.*

వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం సింగల్ విండో చైర్మన్ రేగుల పాటి కృష్ణదేవ రావు గురువారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజక వర్గ ఇన్ఛార్జి కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఆయనకు ఆది శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కృష్ణదేవ రావు మాట్లాడుతూ గతంలో వేములవాడ ఎమ్మెల్యేలుగా గెలిచిన వారు కనీసం చుద్దామంటే కనిపించలేదని, కానీ ప్రస్తుత ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతున్నారని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఏ బాధ్యత ఇచ్చిన నెరవేరుస్తూ ముందుకు సాగుతానని అన్నారు.




# ధర్మపురి వార్త

## వైభవంగా మహా లింగార్చన

*వేములవాడ, ప్రభాతవార్త.*



దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో గురువారం మాస శివరాత్రి సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం గావించారు. సాయంత్రం స్వామివారి కల్యాణ మండపంలో ఆలయ ఇన్ఛార్జి స్థానాచార్యులు నమిలికొండ ఉమేష్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు వైభవంగా మహాలింగార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రుత్సవాలు శాంతియుత వాతావరణంలో జరిగేలా సమన్వయంతో పని చేయాలి

### - వేడుకలకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి

### - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

*వేములవాడ, ప్రభాతవార్త.*

శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రుత్సవాలు జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ టెంపుల్ గెస్ట్ హౌస్ సమావేశ మందిరంలో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, నిమర్జన ఏర్పాట్లపై కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బిగితేలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఈ సంవత్సరం జరుగనున్నాయని, వీటికి తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బంది చర్యలు తీసుకోవాలని అన్నారు. గత ఏడాది పోలీసు శాఖ సుమారు 300 రిజిస్ట్రేషన్ చేసుకొని, 100 రిజిస్ట్రేషన్ లేకుండా మొత్తం 400 విగ్రహాలు నిమర్జనం చేసినట్లు, ఈ సారి విగ్రహాలు మరింత పెరగవచ్చని తెలిపారు. నిమజ్జన సమయంలో ఇబ్బందులు రాకుండాఆ వసరమైన పెద్ద క్రేన్లు ముందుగానే ఏర్పాటు చేయాలని అధికారులను ప్రభుత్వ విప్ ఆదేశించారు. నిమర్జన సమయంలో పాయింట్ వద్ద అవసరమైన మేర గజ ఈతగాళ్లను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా ప్రతి పాయింట్ వద్ద సిసి కెమరాలను ఏర్పాటు చేయాలని, నిమర్జనాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షించేందుకు అన్ని శాఖల అధికారులతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ సూచించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ గణేష్ మండపాలలోని విగ్రహాలకు జిపిఎస్, జియో ట్యాగింగ్‌తో సహా మండపాల వివరాలు అందించాలని అన్నారు. గణేష్ నిమర్జనానికి పకడ్బంది ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ఎస్పీ మహేష్ బిగితే మాట్లాడుతూ నిమర్జనం సందర్భంగా ప్రతి గణపతి విగ్రహం మండపం నుంచి నిమర్జనం పాయింట్‌కు తరలించే రూట్ మ్యాప్ ఫైనల్ చేయాలని అన్నారు. నిమర్జనం సందర్భంగా ఎక్కడ కూడా వైన్స్ అమ్మడానికి వీలు లేదని, బెల్ట్ షాపుల పట్ల కూడా ప్రత్యేక పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం క్షేత్ర స్థాయిలో గుడి చెరువు పరిసరాలను పరిశీలించి, అధికారులకు ఏర్పాట్లపై తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఆలయ ఈఓ రాధాబాయి, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా ఫైర్ సర్వీసెస్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఆర్అండ్‌బి, సెస్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులున్నారు.

# కష్ట పడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు



### బీజేపి,బిఆర్ఎస్ రెండూ కలిసి ఓట్ చోరీ చేశాయి

### పార్టీ పదవుల్లో మహిళలకు పెద్దపీట

### ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అద్దంకి దయాకర్

### రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశం

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

రానున్న రోజుల్లో పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను కండ్లలో పెట్టుకొని చూసుకుంటామని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు.. సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అద్దంకి దయాకర్ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి పాల్గొన్నారు...ఓట్ చోరీ పై రాహుల్ గాంధీ ప్రసంగాన్ని వీక్షించారు...రుద్రవరం సింగిల్ విండో చైర్మన్ రేగులపాటి కృష్ణ దేవా రావు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అద్దంకి దయాకర్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు..ఈ సందర్భంగా అద్దంకి దయాకర్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా రాజకీయ చైతన్యానికి ప్రతీక అని అన్నారు.. పిసిసి పదవుల కోసం తీసుకున్న అప్లికేషన్లలో రాష్ట్రవ్యాప్తంగా సిరిసిల్ల జిల్లా పరిధిలో సుమారు 1700 అప్లికేషన్లు వచ్చాయని తెలిపారు.. రానున్న రోజుల్లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కళ్ళలో పెట్టుకొని చూసుకుంటామని రాబోయే ప్రతి ఎన్నికల్లో వారికి గెలుపులో మేము భాగస్వామ్యం అయితామని అన్నారు..మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల శ్రమ ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు.. రాబోయే రోజుల్లో పార్టీ పదవుల్లో మహిళలకు కూడా పెద్ద పీట వేస్తామని అన్నారు..కొత్త పాత అని తేడా లేకుండా అందరికీ అవకాశాలు వస్తాయని అన్నారు. ... బిజెపి టిఆర్ఎస్ రెండూ కలిసి ఓట్ చోరీ చేశాయిబిజెపి బిఆర్ఎస్ రెండు పార్టీలు కలిసి రాష్ట్రంలో ఓటు చోరీ చేశాయని అన్నారు.. దానికి నిదర్శనమే 2018 ఎన్నికల్లో మేము ఓడిపోవడానికి కారణమని ప్రస్తుతం గత ఎన్నికల సుప్రీంకోర్టులో కేసు ఇంకా నడుస్తుందని అన్నారు.. షెడ్యూల్ ప్రకారం జరగాల్సిన ఎన్నికలను మోడీ అనుమతితో కేసిఆర్ ఒక సంవత్సరం ముందుగానే జరిపి వోట్ చోరీని టెస్టు చేశారని అన్నారు.బిజెపి ప్రభుత్వంలో ప్రతిపక్షాలు ఎక్కడ బలంగా ఉన్నాయో అక్కడ ఓట్ల చోరీ చేస్తూ తమకు అనుకూలంగా మలుచుకుంటున్నాయని అన్నారు.. మొన్నటి ఎన్నికల్లో చావు తప్పి కన్ను లొట్ట పోయినట్లుగా సీట్లతో ఇతరుల సపోర్ట్ తో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు అయ్యిందని, కేంద్రంలో చంద్రబాబు నితీష్ కుమార్ తోక జాడిస్తే తమ పరిస్థితి ఏమిటో ఆలోచించుకోవాలని అన్నారు.. కేటీఆర్ కోట్ల చోరీపై మాట్లాడకుండా యూరియా కొరతపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు..తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో 8 ఎమ్మెల్యే సీట్లు గెలిచిన బిజెపి ఎంపీ ఎన్నికల్లో 8 సీట్లు గెలిచిందని 36 ఎమ్మెల్యే సీట్లు గెలిచిన టిఆర్ఎస్ పార్టీ 0 సీట్లకే ఎలా పరిమితమైందని ప్రశ్నించారు..పది సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉండి కేసీఆర్ హరీష్ రావు కవిత ముఖ్యమంత్రి పీఠం కోసం తమలో తమ కొట్టుకుంటున్నారని నేనేమి తక్కువ అన్నట్లు నాలుగో సింహం సంతోష్ రావు కూడా పోటీ పడుతున్నారని అన్నారు.తెలంగాణ పదాన్ని పార్టీ నుంచి తొలగించిన నాడే తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పేగు బంధం తెగిపోయిందని రాష్ట్రంలో ఏం చేయలేని కెసిఆర్ బిఆర్ఎస్ పేరుతో దేశాన్ని దోచుకోవాలని చూశారని అన్నారు.రానున్న 10 సంవత్సరాలే కాకుండా మరో 20 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉంటారని పేర్కొన్నారు.. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు..ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నమని తెలిపారు.. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని పేర్కొన్నారు..యూరియా పై కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి కావాలనే బదు నం చేస్తున్నారని 10 సంవత్సరాలు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ కనీస సోయి లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. యూరియా సరఫరా కేంద్రం పరిధిలోకి వస్తుందని కానీ కేటీఆర్ బిజెపి పై ఎలాంటి ఆరోపణలు చేయకుండా కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని బధనం చేస్తున్నారని నిన్న మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిజెపికే సపోర్ట్ చేస్తా అన్న చెందాన మాట్లాడారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, సంగీతం శ్రీనివాస్ పాల్గొన్నారు

## నవరాత్రులను శాంతియుతంగా నిర్వహించాలి

### కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

### మండప నిర్వాహకులకు పోలీస్ శాఖ సూచనలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కమిషనరేట్ పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రజలు నవరాత్రులను ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవాలని సిపి గౌష్ ఆలం సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ తరపున ఆయన పలు మార్గదర్శకాలను జారీ చేశారు.గణేష్ మండపాలను ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా పోలీసు అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలి.గణేష్ ప్రతిమ ఎత్తు, మండపం ఏర్పాటు చేసే స్థలం, నిమజ్జనం తేదీ, నిమజ్జనం ప్రదేశం వంటి వివరాలను తెలంగాణ పోలీస్ వెబ్సైట్ లో నమోదు చేయాలి. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాత, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు అనుమతులు జారీ చేస్తారు. అనుమతి పత్రం, క్యూఆర్ కోడ్, పోలీస్ సూచనలను మండపం వద్ద స్పష్టంగా ప్రదర్శించాలి. వీటితోపాటు నిర్వహణతో పాటు భద్రత చర్యల కోసం మండపాలకు విద్యుత్ కనెక్షన్లు విద్యుత్ శాఖ అనుమతితోనే తీసుకోవాలి. ప్రమాదాలు జరగకుండా నాణ్యత గల వైర్లు వాడాలి. అగ్ని ప్రమాదాలు నివారించడానికి నీటి బకెట్లు, ఇసుక బస్తాలు సిద్ధంగా ఉంచాలి. శబ్ద కాలుష్యం నివారించడానికి కేవలం రెండు స్పీకర్లు మాత్రమే వాడాలి. వృద్ధులు, విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా పరిమిత శబ్దంతో పాటలు పెట్టాలి. మండపం వద్ద 24 గంటలు ఒక వాలంటీర్ తప్పనిసరిగా ఉండాలి. కమిటీ సభ్యుల పేర్లు, ఫోన్ నంబర్లు స్పష్టంగా కనిపించేలా ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలి. నిమజ్జనం సమయంలో ప్రతి మండపం నుంచి కనీసం ఐదుగురు బాధ్యత గల సభ్యులు ఉండాలి. మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, లక్కీ డ్రాలు నిర్వహించడం, అసభ్యకర నృత్యాలు చేయడం పూర్తిగా నిషేధం అని పేర్కొన్నారు. మత సామరస్యాన్ని దెబ్బతీసేలా ప్రసంగాలు , పాటలు ప్రదర్శించకూడదు. పోలీస్ తనిఖీల కోసం మండపం వద్ద ఒక పాయింట్ పుస్తకం తప్పనిసరిగా ఉంచాలి. గణేష్ నవరాత్రులు శాంతియుతంగా, సురక్షితంగా జరగడానికి అన్ని మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కమిషనర్ గౌష్ ఆలం విజ్ఞప్తి చేశారు.

## కుట్రలకు పాల్పడే వారిని బయటపెట్టాలని కోరితే.. నాపైనే కక్షకట్టారు...

### నన్ను తొలగించి వారి ఐక్యతను దెబ్బతీయడమే కొందరి లక్ష్యంగా కనిపిస్తున్నది : ఎమ్మెల్సీ కవిత....

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత గురువారం బహిరంగ లేఖ రాశారు. టీవీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్ కు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల చట్టాలకు విరుద్ధంగా పార్టీ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించారన్నారు.“ రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగింది. సింగరేణి కార్మికుల కోసం పోరాడుతుంటే నాపై కుట్ర పన్నుతున్నారు. భారత రాష్ట్ర సమితిలో జరుగుతున్న పరిణామాలు అందరికీ తెలుసు. నా తండ్రికి రాసిన లేఖను నేను అమెరికా వెళ్లినప్పుడు లీక్ చేశారు. నాపై కుట్రలకు పాల్పడుతున్న వారిని బయటపెట్టాలని కోరితే.. నాపైనే కక్షకట్టారు. ఆ కుట్రదారులే నన్ను వివిధ రూపాల్లో వేధింపులకు గురి చేస్తున్నారు. నేను అమెరికాలో ఉన్న సమయంలోనే గౌరవ అధ్యక్ష ఎన్నిక జరిగింది. చట్టవిరుద్ధంగా టీవీజీకేఎస్సమావేశం నిర్వహించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగంగా సింగరేణి బొగ్గు గని కార్మికులను ఏకతాటిపైకి తెచ్చి పోరాటంలో భాగస్వామ్యం చేసేందుకు నేను మొదటి నుంచి ముందు వరుసలో ఉండి పని చేశాను. 2015 ఆగస్టు 17వ తేదీన కొత్తగూడెంలో నిర్వహించిన టీబీజీకేఎస్ జనరల్ బాడీ సమావేశంలో 11 ఏరియాల నుంచి హాజరైన 1000 మందికి పైగా సభ్యుల సమక్షంలో నన్ను గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో అప్పటి టీబీజీకేఎస్ అధ్యక్షుడు కనకరాజు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు రవీందర్ రెడ్డితో పాటు సీనియర్ నాయకుడు కెంగెర్ల మల్లయ్య సహా అందరు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. టీబీజీకేఎస్ లో జరిగే అన్ని నిర్ణయాలను గౌరవ అధ్యక్షురాలి హోదాలో నేనే తీసుకునేలా తీర్మానం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం నేను పోరాడుతుంటే కొందరు నాపై కుట్రలు పన్నుతున్నారు. అలాంటి కుట్రలతో వ్యక్తిగతంగా నాకు వచ్చే నష్టం ఏమీ లేకపోయినా, కార్మికుల శ్రేయస్సుకు కృషి చేస్తున్న నన్ను తొలగించి వారి ఐక్యతను దెబ్బతీయడమే కొందరి లక్ష ్యంగా కనిపిస్తున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే సంస్థలో డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చే పద్ధతిని పక్కన పెడితే కేసీఆర్ ని ఒప్పించి తిరిగి డిపెండెంట్ ఉద్యోగాలను కారుణ్య నియామకాల పేరుతో పునరుద్ధరించేలా చేశాను. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజున పూర్తి వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయించాను. సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ పండుగలకు ఆప్షనల్ సెలవు మంజూరు చేయించాను. కార్మిక కుటుంబానికి మాత్రమే పరిమితమైన కార్పొరేట్ వైద్యాన్ని వారి తల్లిదండ్రులకు కల్పింపజేశాను. క్యాడర్ స్కీం, మరణించిన లేదా మెడికల్ అన్ ఫిట్ అయిన కార్మిక కుటుంబాల్లోని వారసులు మేజర్ అయ్యేంత వరకు ఎంఎంసీ సదుపాయం కల్పించడం సహా కార్మిక కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఎన్నో పథకాలు అమలు చేయడంలో క్రియాశీలంగా పని చేశాను.భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)లో కొన్నాళ్లుగా జరుగుతోన్న పరిణామాలు మీకందరికి తెలిసే ఉంటుందని భావిస్తున్నాను. పార్టీ రజతోత్సవ సభలో పార్టీ అధినేత కేసీఆర్ ప్రసంగంపై వివిధ వర్గాల ప్రజలు వ్యక్తం చేసిన అభిప్రాయాలను నేను లేఖ రూపంలో తెలియజేశాను. నా తండ్రిగారైన కేసీఆర్ కి నేను గతంలోనూ ఇలాంటివి ఎన్నో లేఖలు రాశాను. నేను గతంలో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు కేసీఆర్ కి రాసిన ఆ లేఖను లీక్ చేశారు. ఆ లేఖను లీక్ చేసి నాపై కుట్రలకు పాల్పడుతున్న వారు ఎవరో బయట పెట్టాలని నేను కోరాను. పార్టీలో జరుగుతోన్న వ్యవహారాలను నేను ప్రశ్నించడమే తప్పు అన్నట్టుగా నాపై కక్షగట్టారు. ఆ తర్వాత జరుగుతోన్న పరిణామాలు, ఘటనలు అన్ని మీ మననంలో ఉన్నాయనే అనుకుంటున్నాను. ఆడబిడ్డగా పార్టీ మంచి కోరి రాసిన లేఖను లీక్ చేసిన కుట్రదారులు ఎవరో చెప్పాలని కోరితే నాపైనే కక్షగట్టారు. ఆ కుట్రదారులే నన్ను వివిధ రూపాల్లో వేధింపులకు గురి చేస్తున్నారు. నేను అమెరికా పర్యటనలో ఉన్న సమయంలో కార్మిక చట్టాలకు విరుద్ధంగా టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ సమావేశం నిర్వహించి కొత్త గౌరవ అధ్యక్షుడిని ఎన్నుకున్నట్టుగా ప్రకటించారు.టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలి పదవిలో ఉన్నా లేకున్నా ప్రతి కార్మిక కుటుంబంలో సభ్యురాలిగా ఎల్లవేళలా నేను మీ వెన్నంటే ఉంటాను. గడిచిన దశాబ్ద కాలంగా సంఘం గౌరవ అధ్యక్షురాలిగా, అంతకుముందు ఉద్యమ నాయకురాలిగా ఎలాంటి సేవలందించానో ఇకపైనా కార్మికుల కోసం అలాగే పని చేస్తాను. కార్మికులకు ఏ చిన్నకష్టం వచ్చినా మీకు అండదండగా ఉంటాననని మాట ఇస్తున్నాను...అని ఆ లేఖలో తెలియజేశారు

## భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష..

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త** : భూ సమస్యల పరిష్కారానికి అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షఅన్నారు.గురువారం కలెక్టర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు.శ్రీరాంపూర్ మండలంలోని కూనారం, ఇదులాపూర్ గ్రామంలో మిస్సింగ్ సర్వే నెంబర్ పట్టా కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.అనంతరం జాఫర్ ఖాన్ పేట, ఇదులాపూర్ గ్రామం లోని అప్పర్ ప్రైమరీ పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు ఉండేలా చూడాలని, పిల్లలకు చదవడం తో పాటు చదివింది అర్థం చేసుకునేలా గ్రహణశక్తి పెంపొందించాలని అన్నారు.అంగన్వాడీ సెంటర్ లను పరిశీలించి ఎంత మంది పిల్లలు వస్తున్నారు. ఎలాంటి ఆహారం ఇస్తున్నారు, హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తహసీల్దార్ జగదీశ్వర్ రావు, డి.టి. శంకర్, సర్వేయర్ రాజు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పూర్తిగా విఫలమయిన భారత ఎన్నికల కమిషన్

వెంటనే ఎన్నికల కమిషన్ రాజీనామా చేయాలి
దేశంలోని అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసిన మోడీ ప్రభుత్వం
తెలంగాణ రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలి
సిపిఐఎంఎల్ ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు
గోదావరిఖని, ప్రభాతవార్త :



భారతదేశంలో ఎన్నికల కమిషన్ పూర్తిగా వైఫల్యం చెందిందని, వెంటనే ఎన్నికల కమిషన్ రాజీనామా చేయాలని సిపిఐఎంఎల్ ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగా రావు డిమాండ్ చేశారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోటు రంగారావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కట్ట రమ మాట్లాడారు. బీహార్ లాంటి రాష్ట్రంలో 60 లక్షల ఓట్లను తీసివేసి బిజెపి ప్రభుత్వానికి అనుకూలంగా ఎన్నికలు జరిగేటట్లు బిజెపి జేబు సంస్థ లాగా భారత ఎన్నికల కమిషన్ పని చేస్తున్న పరిస్థితి చాలా స్పష్టంగా కనిపిస్తున్నదని అన్నారు. ప్రధాన ప్రతిపక్ష నేత లేవనెత్తిన ప్రశ్నలకు కూడా భారత ఎన్నికల కమిషన్ సమాధానం చెప్పకుండా దాటవేత, బెదిరింపు ధోరణితో ఎన్నికల కమిషన్ పాల్పడుతు న్నదని అన్నారు. ఫ్లోరైన ఓట్లకు ఉన్న ఓట్లకు లక్షల సంఖ్యలో తేడాలు కనిపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్‌పై, ఎన్నికల నిర్వహణపై పూర్తిగా నమ్మకం కోల్పోయిన పరిస్థితి ఉన్నదని అన్నారు. ఈ స్థితిలో భారత ఎన్నికల కమిషన్ రాజీనామా చేయాలంటే డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం భారత దేశంలోని అన్ని స్వతంత్ర సంస్థలను సైతం తన గుప్పిట్లో పెట్టుకొని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న పరిస్థితి ఉన్నదని, భారతదేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డ వాతావరణం ఉన్నదని, ప్రశ్నించే గొంతులో సైతం లేకుండా చేసేందుకు మోడీ ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. ఈ నేపథ్యంలో బలమైన పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగానికి 12 నుంచి 15 లక్షల యూరియా అవసరం ఉండగా కేంద్రం ఇప్పటివరకు కేవలం 7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించడం సరికాదని అన్నారు. వెంటనే తెలంగాణ రైతులకు సరిపడా యూరియాను కేంద్రం కేటాయించి సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు నంది రామయ్య, జూపాక శ్రీనివాస్, తోకల రమేష్, జాడిదేవరాజ్, జిందం రాంప్రసాద్, గుమ్మడి వెంకన్న, పెంద్యాల రమేష్, ఆడెపు శంకర్, గొల్లపల్లి చంద్రయ్య, ఈసంపెల్లి రాజేందర్, పురంశెట్టి బాబు, పుల్లూరి నాగభూషణం, గూడూరి వైకుంఠం, బుషిపాక దేవయ్య, చిలుక రాజు తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలే లయన్స్ క్లబ్ లక్ష్యం

మాజీ మండల విద్యాధికారి బీరం మోహన్ రెడ్డి



**కట్టంగూర్, ఆగస్టు 21, ప్రభాతవార్త,** సేవా కార్యక్రమాలే లయన్స్ క్లబ్ లక్ష్యమని మాజీ మండల విద్యాధికారి, లయన్స్ క్లబ్ డైమండ్ నల్గొండ మెంబర్ బీరం మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం లయన్స్ క్లబ్ డైమండ్ నల్గొండ ఆధ్వర్యంలో మండలంలోని చెరువు అన్నారం ప్రాథమిక పాఠశాలలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి, పాఠశాలకు అవసరమైన ఫ్యాన్లను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మండల విద్యాధికారి తన సొంత ఖర్చులతో ఫ్యాన్లను సమకూర్చారు. అదేవిధంగా యువ వికాసం కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెరువు అన్నారంలో విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అంబటి అంజయ్య, మాజీ మండల విద్యాధికారి బీరం మోహన్ రెడ్డి, లయన్స్ క్లబ్ డైమండ్ ప్రధాన కార్యదర్శి జానకి రెడ్డి, ట్రెజరర్ శ్రీనివాస్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, అశోక్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందాల రమ, గణపురం భీమయ్య, ఉపాధ్యాయులు సట్టు గోపి, పోశం సైదులు, రవి, శేఖర్, వెంకటరమణ పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు అందజేసిన శ్రీ సీతారామ సేవా సమితి

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీకి చెందిన నిరుపేద ఆటో డ్రైవర్ కొప్పుల శ్రీనివాస్ భార్య సుశీల అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం దశ దినకర్మ నిర్వహించడానికి కూడా డబ్బులు లేకపోవడంతో, ఆటో డ్రైవర్ మానసికంగా కృంగిపోతుండగా, విషయం తెలుసుకున్న శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ స్పందించారు. సేవా సమితి సభ్యులు గ్రూప్ ద్వారా అందించిన రూ. 2,500తోపాటు గ్రూపు సేవా సమితి సభ్యుడు కార్తీక్ అందించిన రూ. 2వేలు, మరో సభ్యురాలు బిల్లా శ్రీదేవి అందించిన రూ 500 సేకరించి గోలివాడ చంద్రకళ మొత్తం పోగైన రూ. 5,000లతో 50 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులను గురువారం ఆటో డ్రైవర్ శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు బిల్లా శ్రీదేవి, రాజ్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా అందుకున్న గణేష్‌కు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:



డాక్టరేట్ పట్టా అందుకున్న గోదావరిఖనికి చెందిన సిలివేరి గణేష్‌ను ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఉస్మానియా యూనివర్సిటీ 84వ కాన్వకేషన్ డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ, ఇస్రో చైర్మన్ నారాయణన్, విసి ప్రొఫెసర్ కుమార్ చేతుల మీదుగా లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో సిలివేరి గణేష్ డాక్టరేట్ పట్టా అందుకోగా, ఆలయ ఫౌండేషన్ అడిషనల్ సిఈఓ మిట్టపల్లి రాజేంద్ర కుమార్ శాలువా కప్పి సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామంచ తిరుపతి, కొలుగూరి వెంకటేష్ తదితరులున్నారు.

## విద్యార్థులకు నగదు బహుమతుల పంపిణీ

**కట్టంగూర్, ఆగస్టు 21, ప్రభాతవార్త,** శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ ఆధ్వర్యంలో కట్టంగూరు మండలంలోని ఈదులూరులోని జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్లో గత మూడు మాసాల క్రితం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. అదే క్రమంలో ప్రభుత్వ పాఠశాల లోని విద్యార్థినీ, విద్యార్థులకు మొదటి మూడు ర్యాంకులు సాధించినట్లయితే తమ సంస్థ ద్వారా రూ. 10వేల నగదును అందజేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షల్లో మండల మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థిని ఆకవరం సరస్వతి, స్కూల్ సెకండ్, థర్డ్ చొక్కల్ల వాగ్దేవి, అంతటి శివానిలకు శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ అధ్యక్షుడు బ్రాహ్మణ సేవాసమితి జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ యువజన సంఘాల సమైక్య రాష్ట్ర కార్యదర్శి సిరిప్రగడ శ్రీనివాస శర్మ, శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ ముఖ్య సలహాదారులు తెలంగాణ, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్ష నరసింహ చేతుల మీదగా పదివే లు అందజేశారు. ఈకార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు బి నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు బాల రాజు, వెంకటేశ్వర్లు, భూలక్ష్మి, జగదీష్, రాజేందర్, వెంకులు, రమేష్, హరిచంద్ర రెడ్డి, మాణిక్యం, చంద్రమౌళి, సుమీర్, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో నెగ్గాలంటే

జాతీయ విద్యా విధానం, వాటి లక్ష్యాలపై అవగాహన అవసరం
గోదావరిఖని ఎసిపి మడత రమేష్
యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో నెగ్గాలంటే జాతీయ విద్యా విధానం, వాటి లక్ష్యాలపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని గోదావరిఖని ఎసిపి మడత రమేష్ అన్నారు. గురువారం కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో స్పందన మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు జరిగిన మ్యాథమెటిక్స్ వర్క్ షాప్ ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా ఎసిపి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, లేకపోతే పిల్లలు చదువులో వెనుకబడతారని అన్నారు. ప్రోగ్రాం నిర్వాహకుడు సత్యనారాయణ శర్మ మాట్లాడుతూ నాలుగు రోజులపాటు మ్యాథమెటిక్స్ వర్క్ షాప్ లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థుల తో ముచ్చటించి పిల్లలు చెప్పిన లెక్కలు, సూత్రాలు సులభంగా నేర్చుకోవడం జరిగిందని అన్నారు. పోషకులు, మ్యాథమెటిక్స్ టీచర్స్ మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలని ఆటలు తో లెక్కలు చేయడం ఈ వర్క్ షాప్ గొప్ప విశేషంగా ఆకట్టుకుందని అన్నారు. డాన్స్ రూపకంలో లెక్కలు చేయడానికి అందరిని ఆకట్టుకుంది. పాఠశాల ప్రిన్సిపల్ రాగినేని రవీందర్ రావు మాట్లాడుతూ నాలుగు రోజులపాటు 300 మంది విద్యార్థులు లెక్కల్లో ఉన్న సూత్రాలను ఉపయోగించి సులభంగా లెక్కలు నేర్చుకోవడం జరిగిందని తెలిపారు. ఎన్‌సిఆర్ టి సభ్యుడైన సత్యనారాయణ శర్మకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు అబ్బుకేశవరెడ్డి, పిఎస్ అమరేందర్, రాష్ట్ర ట్రస్మా అడ్వైజర్ విజయ ఆనంద్, కార్తీక్ పాఠశాల కరస్పాండెంట్ ఓదెలు యాదవ్, ఉపాధ్యాయులు మాధవి, అమల, పిఎస్ సురజా, సునీత, రమేష్, సుహాసిని, సు

## రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం

**ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 21**

నల్గొండ జిల్లా నకిరేకల్ పట్టణంలోని శివాలయంలో ప్రతినెల మాస శివరాత్రి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శివాలయ చైర్మన్ ఉప్పల రమేష్, తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ, రోజున మాస కళ్యాణం 9 గంటలకు, అభిషేకం 10 గంటలకు రుద్రహోమం, 11 గంటలు పార్వతీ పరమేశ్వరుని లోక కళ్యాణం, ఆలయ పూజారి జిగురు లక్ష్మీ నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. భక్తులు పెద్ద మొత్తంలో వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు, ఈరోజు కళ్యాణం నిర్వహిస్తున్న పూజా దంపతులు, మహేందర్ రెడ్డి, బ్రహ్మచారి, రామగిరి వెంకటేశ్వర్లు, వెంకటాచారి తుమ్మల గోటి దంపతులు పరమేశ్వరుడికి లోక కళ్యాణం జరిపించారు, శివాలయ ధర్మకర్తలు వారు అనంతరం భోజన కార్యక్రమాలు నిర్వహించారు, భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు, ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కందాల ప్రవీణారెడ్డి, చంద్రశేఖర్ నేత, బొప్పనీ యాదగిరి, మంచుకొండ సోమయ్య చైర్మన్ ఉప్పల రమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బోనమెత్తిన చిట్యాల, ఘనంగా బోనాల పండుగ

*చిట్యాల, ఆగస్టు 21, ప్రభాతవార్త*



శ్రావణ మాసం బోనాల పండుగ ఉత్సవాలను చిట్యాల మున్సి పాలిటీలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుండి బోనాల పండుగ వాతావరణం పట్టణంలో నెలకొన్నది. మహిళలు వాడ వాడలా బోనమెత్తి అమ్మవార్లకు సమర్పించారు. డప్పు చప్పులతో యువకుల కేరింతలతో బోనాల పండుగను ఘనంగా నిర్వహించు కున్నారు.